
# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 21, జులై 2023 | 16 పేజీలు

## కాంగ్రెస్, బిజెపి నాయకులకు వ్యవసాయంపై కనీస అవగాహన లేదు




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి

16లో...

## ఎడతెరపి లేకుండా.. వాన

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి ఎడతెరపు లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు సైతం ప్రకటించింది. చాలా చోట్ల లోతట్టు ప్రాంతాలు వరద నీటితో మునిగాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచనలు చేస్తున్నారు.

2 లో..



### మూసీ ప్రాజెక్టుకు జలకళ

గ్రామస్తులను అప్రమత్తం చేసిన అధికారులు

రెండు గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

- పాఠశాలలకు సెలవులు ప్రకటించిన ప్రభుత్వం
- పలు చోట్ల మునిగిన లోతట్టు ప్రాంతాలు
- ప్రాజెక్టులకు జలకళ



## మునుగోడుకు మణిహారం.. శివన్నగూడ ప్రాజెక్టు

మర్రిగూడ, జూలై 20 ప్రభాతవార్త

ఫ్లోరైడ్‌ను పారదోలి నల్లగొండ జిల్లాకు తాగు, సాగు నీరు అందించడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పించిన మునుగోడు నియోజకవర్గం లోని మర్రిగూడ మండలం చర్లగూడ (శివన్నగూడ) ప్రాజెక్టు నిర్మాణంతో నియోజకవర్గం సస్యశ్యామలంగా మారనుంది. 2015వ సంవత్సరం, జూలై 12న శివన్నగూడ గ్రామ శివారులో పైలాన్ వద్ద శంఖుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నాలుగు గ్రామాలైన చర్లగూడ, వెంకేపల్లి, నర్సిరెడి ్డగూడ, వెంకేపల్లి తండా గ్రామాలు ముంపుకు గురవుతున్నాయి. నాలుగు గ్రామాల్లోని 1156 కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి, ప్లాట్లు అందించనుంది. 3300 ఎకరాల



2 లో..

## నిత్యం ప్రజల్లో ఉండేది కమ్యూనిస్టులే



ఇండియన్ ఏర్పాటు శుభపరిణామం 16లో...

హుజూర్‌నగర్‌టౌన్ , ప్రభాతవార్త

దేశంలో 26 ప్రతిపక్ష పార్టీలతో ఇండియన్ కూటమి ఏర్పడటం శుభపరిణామం అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం సూర్యపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన సిపిఐ జిల్లా సమితి రాజకీయ శిక్షణ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ దేశంలో లేనటువంటి భిన్న నాగరికతలు, ఆచారాలు, రాజకీయాలు భారతదేశంలో ఉన్నాయన్నారు.

## బిజెపి శ్రేణుల ముందస్తు .. అరెస్టులు

- అరెస్టులు అప్రజాస్వామికం
- అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి
- శ్వేతపత్రం విడుదలకు డిమాండ్

బిజెపి నాయకులు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల విషయమై ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గురువారం కేంద్ర పర్యాటక శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బాటసింగారంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల క్షేత్ర పరిశీలనకు బయలుదేరగా ముందస్తుగా బిజెపి పార్టీ శ్రేణులను పోలీసులు అరెస్టు చేశారు.

సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల్లో బిజెపి శ్రేణుల అరెస్టుల పర్వం కొనసాగింది. బాటసింగారం వెళ్లకుండా ముందస్తుగానే పార్టీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌లకు తీసుకెళ్లారు. జిల్లాలోని సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల, గరిడేపల్లి, మునగాల, అనంతగిరి, అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, తుంగతుర్తి తదితర మండలాల్లో బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

ప్రభాతవార్త, సూర్యాపేట



2లో...

## మూసీ ప్రాజెక్టుకు జలకళ

ప్రభాతవార్త, సూర్యాపేట

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సూర్యాపేట సమీపంలో ఉన్న మూసీ ప్రాజెక్టు జలకళను సంతరించుకుంది. ప్రాజెక్టుకు ఎగువ నుండి నిరంతరంగా భారీగా ఇన్‌ఫ్లో వస్తుండడంతో సూర్యాపేట మండలంలోని మూడు గ్రామాల ప్రజలను నీటి పారుదల శాఖ అధికారులు అప్రమత్తం చేశారు. రత్నాపురం, రామవరం, టేకుమట్ల గ్రామస్తులను అప్రమత్తం చేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా పెన్‌పహాడ్ మండలం అనాజిపురం, అనంతారం, దోసపహాడ్, నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం మామిడాల, దాచారం, గంగపాలెం, కేతేపల్లి మండలంలోని బొప్పారం, కాసనగోడు, చీకటిగూడెం, కొత్తపేట, భీమారం, వేముపల్లి మండలం ఆమనగల్, లక్ష్మీదేవిగూడెం, రావులపెంట, మాడుగులపల్లి మండలం తడకమళ్ల, నర్సింహులగూడెం, తక్కెళ్లపహాడ్ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. మూసీ ప్రాజెక్టు రెండు గేట్లను గురువారం సాయంత్రం ఎత్తి దిగువకు నీటిని వదిలినట్లు నీటి పారుదల శాఖ సూర్యాపేట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భద్రు తెలిపారు. రెండు గేట్లు ఎత్తి 1888 క్యూసెక్కుల నీటిని ప్రవాహంలోకి వదులుతున్నారు. ప్రాజెక్టు సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అందుకు సంబంధించి చర్యలు తీసుకుంటున్నారు. ప్రమాదం పొ ంచి ఉన్న గ్రామాల సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, అధికారులకు నీటి పారుదల శాఖ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పశువుల కాపరులు, మత్స్యకారులు, ప్రజలు మూసీ నది పరివాహక ప్రాంతానికి వెళ్లవద్దని సూచించారు. మూసీ ప్రాజెక్టు 645 అడుగులు ఉంది. గురువారం సాయంత్రం నాటికి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 2125 క్యూసెక్కులు ఔట్‌ఫ్లో కాలువల ద్వారా 237 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 95 క్యూసెకు ్కలు, కుడి కాలువ ద్వారా 142 క్యూసెక్కులు కాగా ఇన్‌ఫ్లో 2125 క్యూసెక్కులని తెలిపారు. ఈ క్రమంలోనే ఎప ్పటికప్పుడు నీటి ప్రవాహాన్ని గమనిస్తూ అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు చేపట్టారు. మూసీ ప్రాజెక్టు 1963లో నిర్మాణం చేశారు. 4.46 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యం డిజైన్ చేసి నిర్మించారు. నాలుగేళ్ల క్రితం ప్రాజెక్టు కింద కేవలం ఒక్క పంట మాత్రమే పండించేవారు. ప్రస్తుతం ఈ ప్రాజక్టు కింద రెండు పంటలు సాగు చేస్తున్నారు. దీంతో రైతులు ఆశించిన స్థాయిలో పంట దిగుబడి సాధిస్తున్నారు. ఈ ఏడాది కూడా రెండు పంటలు పండించే అవకాశం రైతులకు కలుగుతుంది. మూసీ ప్రాజెక్టు రిజర్వాయర్ వర్షాధారంపైనే ఆధారపడి నిండుతుంది. ప్రస్తుతం ప్రాజెక్టు జలకళను సంతరించుకోవడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## బిజెపి శ్రేణుల ముందస్తు అరెస్టులు

ప్రభాతవార్త, సూర్యాపేట

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2015, అక్టోబర్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని ఉన్నత లక్ష్యంతో ప్రవేశపెట్టినప్పటికీ ఆది నుండి ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగుతుంది. కొన్ని చోట్ల కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం, మరి కొన్ని చోట ్ల కాంట్రాక్టర్లు ముందుకు వచ్చినప్పటికీ ప్రభుత్వం చెల్లించే బిల్లులు సరిపోక పనుల్లో జాప్యం జరిగింది. ఇళ్ల నిర్మాణానికి ఉపయోగించే మెటీరియల్ ధరలు విపరీతంగా పెరగడంతో పనులు నత్తనడకన సాగాయి. గ్రామాల్లో 30 నుండి 40 వరకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి లాటరీ పద్ధతిలో లబ్దిదారులకు ఇళ్లను కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎన్నో రకాల సమస్యలు ఉత్పన్నమయ్యాయి. కొన్ని గ్రామాల్లో అర్హులకు ఇళ్లు రాకపోవడంతో ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఇళ్లు రాక నిరుపేదలు ఎంతో మంది నష్టపోయారు. రెండవ విడతలో ఇళ్లు ఇప్పిస్తామని అధికార పార్టీ ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. అయినప్పటికీ ఎంతో మందికి ఇళ్లు రాని పరిస్థితి నెలకొంది. కొందరు ఇళ్లపై ఆశలు కూడా వదులుకున్నారు. ఈ నేపథ్యంలో బిజెపి నాయకులు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల విషయమై ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గురువారం కేంద్ర పర్యాటక శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బాటసింగారంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల క్షేత్ర పరిశీలనకు బయలుదేరగా ముందస్తుగా బిజెపి పార్టీ శ్రేణులను పోలీసులు అరెస్టు చేశారు. సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల్లో బిజెపి శ్రేణుల అరెస్టుల పర్వం కొనసాగింది. బాటసింగారం వెళ్లకుండా ముందస్తుగానే పార్టీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌లకు తీసుకెళ్లారు. జిల్లాలోని సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల, గరిడేపల్లి, మునగాల, అనంతగిరి, అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, తుంగతుర్తి తదితర మండలాల్లో బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. దీంతో బాటసింగారం వెళ్లలేక పోయారు. సూర్యాపేటలో బిజెపి శ్రేణులను అరెస్టు చేయడాన్ని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పల్స మల్సూరుగౌడ్ తీవ్రంగా ఖండించారు. అరెస్టులు అప్రజాస్వామికమన్నారు. అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్‌లు అందజేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎంతో మంది పేదలు ఏళ్ల తరబడి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. సూర్యాపేట పట్టణ ంలో అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న కొంత మందికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందజేశారని ఆరోపించారు. కోదాడలో బిజెపి శ్రేణులను అరెస్టు చేయడం పట్ల కోదాడ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను వాడుకుని నిరుపేదలకు గృహాలను నిర్మించి ఇవ్వడంలో ముఖ్యమంత్రి కెసిఆర్ విఫలమయ్యారని ఆయన విమర్శించారు. ఇళ్ల నిర్మాణంలో చోటుచేసుకున్న అవినీతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు, ప్రజలకు తెలియజేసేందుకు బాటసింగారం వెళ్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం కాకుండా చేసేందుకే ప్రభుత్వం బిజెపి శ్రేణుల అరెస్టుల పర్వానికి తెర లేపిందని కనగాల నారాయణ ఆరోపించారు. కొందరిని గృహ నిర్బంధం చేయగా మరికొందరిని పోలీస్ స్టేషన్‌లకు తీసుకెళ్లి అరెస్టు చేశారన్నారు. ప్రభుత్వ తప్పిదాలు అవినీతి, అసమర్థతను కప్పి పుచ్చుకునేందుకే ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరైన నిధులను దుర్వినియోగం చేస్తూ నాణ్యత లేని ఇళ్లను నిర్మిస్తున్నారని బిజెపి నాయకులు ఆరోపించారు. అవినీతి జరగడం వల్లే వాస్తవాలు బయటకు రాకుండా ఉండేందుకు బిజెపి నాయకులను అరెస్టు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎన్ని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించారో, అర్హులకు ఎన్ని ఇళ్లు కేటాయించారో, కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరైన ఎన్ని గృహాలకు నిధులు డ్రా చేశారో శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అవసరమైతే ఈ విషయమై బహిరంగ చర్చకు సిద్దం కావాలని ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యురాలు నూనె సులోచన, పలువురు నాయకులు అన్నారు.

ఆందోళనకు పిలుపునిచ్చిన ప్రతిసారి బిజెపి నాయకులను ముందస్తుగా ప్రభుత్వం అరెస్టు చేస్తుందని హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షుడు రవి, పలువురు నాయకులు పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించేంత వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు మండలాల్లో బిజెపి శ్రేణులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తిగావించి అర్హులందరికీ అందేలా చూడాలని బిజెపి నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

కాగా బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేయడం పట్ల సూర్యాపేట పట్టణంలో బిజెపి నాయకులు ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రజాసామ్యంలో సమస్యలపై ఆందోళన చేస్తుంటే అడ్డుకోవడం అప్రజాస్వామికమని ఈ చర్యను ప్రతి ఒక్కరు ఖండించాలని బిజెపి నాయకులు అన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని సైతం అడ్డుకోవడం పట్ల బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

కొత్తగూడెం క్రైం, జూలై 20 - ప్రభాతవార్త:

గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం క్రమంగా పెరుగుతూ ప్రమాదస్థాయికి చేరుకుంటుంది. కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ వినీత్ వెల్లడించారు. ప్రజలు ఎవరూ భయభ్రాంతులకు గురి కావాల్సిన అవసరం లేదని, అన్ని శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. గోదావరి నది ఉధృతిని ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీస్ వారి సహాయం తీసుకోవాలని సూచించారు.

## మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన స్వామి

పాల్వంచ, జూలై 20 - ప్రభాతవార్త:



పాల్వంచ మున్సిపల్ కమి షనర్‌గా అజ్మీరా స్వామి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చాలు అం దించి ఘన స్వాగతం పలికారు. పాలక మండలి లేని పాల్వంచ మున్సిపాలిటీకి వచ్చిన నూతన కమిషనర్ తన మార్క్ ఎలా చూపిస్తారో వేచి చూడాలి.

## మునుగోడు సస్యశ్యామల మణిహారం(శివన్నగూడ) ప్రాజెక్టు నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి..)

పట్టా భూములకు ఎకరాకు రూ. 5.15 లక్షల వంతున పరిహారం ఇప్పటికే అందించారు. మునుగోడు నియోజకవర్గ స్థాయిలో 1.17 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడంతో పాటు జిల్లాలో 1.55 లక్షల ఎకరాలకు ప్రాజెక్టు నుండి సాగు నీటి సరఫరాతో సస్యశ్యామలం కానుంది. ఈ ప్రాజెక్టు పూర్తికి రూ. 1575 కోట్ల అంచనా వ్యయంతో సంబంధిత అధికారులు పనులు పూర్తి చేయడానికి మొదలుపెట్టారు. దురదృష్టవశాత్తు ఈ ప్రాజెక్టు పనులు కనీసం 70 శాతం పూర్తి కాగా మిగిలిన పనులు సదరు కాంట్రాక్టర్, ప్రభుత్వం సమన్వయ లోపంతో నిలిపివేయబడ్డాయి. ఏది ఏమైనప్పటికీ ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయినట్లయితే మునుగోడు నియోజకవర్గం సస్యశ్యామలం కానున్నట్లు ప్రజాప్రతినిధులు, ప్రజలు పేర్కొంటున్నారు. ముంపు భాదితులకు పునరావసం కోసం ప్రభుత్వం ప్లాట్లు అందించడానికి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సత్వర చర్యలు చేపడుతున్నారు. తరతరాలుగా నమ్ముకున్న గ్రామం, వ్యవసాయ భూములు కోల్పోతున్నందున రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. ఇంటికొక ఉద్యోగం చొప్పున కల్పించేందుకు కృషి చేయాలని ముంపు భాదితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మరో 3రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలు**

**టోల్ ఫ్రీ నెంబర్ 1077ఏర్పాటు : జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్**

ఖమ్మం, జూలై 20, ప్రభాతవార్త :



జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండా లని జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్ అన్నా రు. .జిల్లాలో 3రోజుల పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపినందుకున అధికారులంతా అప్రమత్తతో అందు బాటులో ఉండాలని ఆయన ఆదేశిం చారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు ప్రజలు సహాయానికి ఫోన్ నెం. 9063211298, టోల్ ఫ్రీ నెం. 1077కు కాల్ చేయాలని ఫోన్ నెంబర్‌కు వాట్సాఫ్ కూడా చేయవచ్చని ఆయన తెలిపారు. మున్సిపల్ పరిధిలో అధిక శాతం పురాతన, శిథిల భవనాల గోడలు కూలే పరిస్దితులు ఉంటే వాటిని గుర్తించి నివాసితులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాల న్నారు. చెరువులు, వాగుల్లోకి ప్రజలు వెళ్ళకుండా అధికారులు అప్ర మత్తం చేయాలన్నారు. జిల్లాలో విద్యుత్ సరఫరాకు ఏలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ పునరుద్దరణ చర్యలు వేగవంతంగా చేపట్టాలని ఆయన అన్నారు. పరిస్దితులు మెరుగుపడే వరకు చెరువులు, వాగుల వద్ద చేపలు పట్టడానికి అనుమతించవద్దని ఆయన అన్నారు. కల్వ ర్టులు, రోడ్లపై ప్రవాహాలు ఉన్న చోట రహదారిని మూసి వేయాలని ప్రజలు దాటకుండా భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఏలాంటి ప్రాణ, ఆస్తి, జంతునష్టం వాటిల్లకుండా ఎప్ప టికప్పుడు అప్రమత్తంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా ప్రతి మంగళ, శుక్ర వారాలు డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.

## చెల్లని చెక్కు కేసులో ఒక సంవత్సరం జైలు శిక్ష

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త

ఖమ్మం పట్టణానికి చెందిన పి శ్రీనివాసరావుకి చెల్లని చెక్కు కేసులో ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు ఫిర్యాదికి రూ.9.50లక్షలు చెల్లించాలని ఖమ్మం స్పెషల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి ఆర్ శాంతి లత గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు .. ఖమ్మం పట్టణానికి చెందిన యారకల శంకర్ వద్ద నిందితుడు తన కుటుంబ అవసరాల కోసం 2015 జనవరి 5న రూ.8లక్షలు అప్పుగా తీసుకుని అదే రోజు నిందితుడిని తన రుణం తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయగా నిందితుడు 2015 డిసెంబర్ 28న రూ.9.50లక్షల చెక్కును జారీ చేశాడు. అట్టి చెక్కును ఫిర్యాది తన బ్యాంకు ఖాతాలో జమ చేయగా, నిందితుని ఖాతాలో సరిపడ నగదు లేకపోవడంతో చెక్కు నిరాధారణకు గురైంది. ఫిర్యాది తన న్యాయవాది అయిన కొల్లిపాక కమలాకర్ రావు ద్వారా లీగల్ నోటీసు జారీ చేసి కోర్టులో ప్రయివేట్ కేసు దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తిపై విధంగా తీర్పు చెప్పారు.

# రైతులను గోస పెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దే

**ఉచిత విద్యుత్‌ను రద్దు చేయాలనే దుర్మార్గపు**

**ఆలోచనలో కాంగ్రెస్**

**రేవంత్‌రెడ్డి మూడు గంటల విద్యుత్ ప్రకటనను**

**వెంటనే వెనక్కి తీసుకోవాలి**

*కోదాడ రూరల్, జూలై 20 ప్రభాతవార్త*

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతాంగానికి భేషరతుగా క్షమాపణలు చెప్పాలని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కాపుగల్లు క్లస్టర్ రైతువేదికలో నిర్వహించిన రైతుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతులను గోస పెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనన్నారు. తెలంగాణలో ఉచిత విద్యుత్‌ను రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. రైతులతో పెట్టుకున్న వాళ్లకు డిపాజిట్లు కూడా రావన్నారు. రైతులను వ్యతిరేకించే కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో రైతులు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం సాగు నీరు, నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో రైతులు మంచి పంటలు పండిస్తూ సుఖసంతోషాలతో ఉన్నారని స్పష్టం చేశారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలంటున్న రాబంధులు కాంగ్రెస్, బిజెపిలను బొంద పెట్టాలన్నారు. ఉచిత విద్యుత్ ఎత్తివేతకు కుట్ర చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై తెలంగాణ రాష్ట్ర



వ్యాప్తంగా రైతన్నల ఆగ్రహ జ్వాలలో ఉన్నారన్నారు. 24 గంటల కరెంట్ ఇచ్చి సాగును సీఎం కెసిఆర్ పండుగగా మార్చితే కాంగ్రెసోళ్లు రైతుల పొట్ట కొట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అంటేనే కటిక చీకటి అని ఆయన విమర్శించారు. రైతులకు 3 గంటల కరెంట్ చాలంటున్న కాంగ్రెస్ పార్టీని బొ ందపెడతామన్నారు. కెసిఆర్ రైతు రాజ్యాన్ని కొన సాగిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింత కవితారెడ్డి, జడ్పీటీసి కృష్ణకుమారి శేషు, మండల పార్టీ అధ్యక్షుడు కాసాని శ్రీనివాస రావు, రైతుబంధు అధ్యక్షుడు అనంతు సైదయ్య, గణపవరం సర్పంచ్ విజయ కిరణ్, దేవాలయ చైర్మన్ నరసింహారావు, సొసైటీ డైరెక్టర్లు, నాయకులు గంట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సతీష్, మల్లెల పుల్లయ్య, ఉన్నం హనుమంతరావు, గ్రామశాఖ అధ్యక్షులు పాపారావు, కొండ సైదులు, పాపారావు, రాజు, జిల్లా బోస్, వెంకటేశ్వర్లు, అధికారులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాలకవర్గ సభ్యులు, అభిమానులు, రైతులుపాల్గొన్నారు.

## ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా తాగు నీరు అందించాలి

*ప్రభాతవార్త, సూర్యాపేట*



సూర్యాపేట పట్టణంలోని యాదాద్రి టౌన్‌షిప్‌కు మిషన్ భగీరథ నీటిని ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా ఇంటింటికి తాగు నీరు అందించాలని సిపిఎం ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ యాదాద్రి టౌన్‌షిప్ వారు ఏర్పాటు చేసుకున్న పైప్‌లైన్‌కు మిషన్ భగీరథ పైప్‌లైన్ కలపడంతో నీరు సక్రమంగా సరఫరా కావడం లేదని మున్సిపాలిటీ వారు యాదాద్రి టౌన్‌షిప్‌కు ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని నాగార్జునరెడ్డి కోరారు. యాదాద్రి టౌన్‌షిప్‌లో వీధి లైట్లు లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నందున వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి టౌన్‌షిప్ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, చిత్రాంజనరెడ్డి, రామచందర్‌రావు, సైదులు, అనిల్‌రెడ్డి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి ఉపాధ్యాయులకు అండగా యుటిఎఫ్

*కోదాడ టౌన్, జూలై 20 ప్రభాతవార్త*



కెజిబివి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని చింతలపాలెం, మునగాల, పాలకవీడు ఉపాధ్యాయ సిబ్బంది గురువారం హైద్రాబాద్‌లోని ఎస్‌పిడి కార్లాయయం ముట్టడికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ముట్టడికి తరలివెళ్తున్న వాహనాలను యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్. నాగేశ్వరరావు ప్రారంభించి మాట్లాడారు. కెజిబివి ఉపాధ్యాయుల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నాకనరు. కెజిబివి ఉపాధ్యాయులకు యుటిఎఫ్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం మండల ప్రధాన కార్యదర్శి మాదాసు బాబు, చింతలపాలెం, మునగాల, మేళ్లచెరువు, నడిగూడెం కెజిబివి సిబ్బంది ఆసియా, విజయలక్ష్మి, నాగమణి, నాగేంద్ర, లలిత, కొత్తూరు విజయ, లక్ష్మి, శ్రీలత, మల్లేశ్వరి, సునీత, సరిత, ఉష, విజయ, జానీబేగం, సునీత, ఊర్మిళ, నాన్ టీచింగ్ సిబ్బంది కాంతమ్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కర్నె జన్మదిన వేడుకలు

*చౌటుప్పల్, జూలై 20 ప్రభాతవార్త*



మాజీ ప్రభుత్వ మండలి విప్, తెలంగాణ ఉద్యమ నాయకుడు కర్నె ప్రభాకర్ జన్మదిన వేడుకలను చౌటుప్పల్ మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మల్కాపురంలోని ఆంథోల్ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని సిహెచ్‌సిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్‌వై రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ, బోయిని వెంకటేశం, భూతం లింగస్వామి, తూర్పింటి గణేష్, పల్చం శ్రీకాంత్, పానుగోతు రఘు, చెవెళ్లి సాయి, బైశెట్టి శివ, వినయ్ తదిరతులున్నారు.

## లక్ష్మీ నర్సింహ్మను పరామర్శించిన బత్తుల ఉషయ్య

*నార్కట్‌పల్లి, జులై 20 ప్రభాతవార్త*

చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నర్సింహ్మ రోడ్డు ప్రమాదంలో తలకు గాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెకలుసుకున్న నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వేదాసు శ్రీధర్, కేతేపల్లి పిఏసిఎస్ చైర్మన్ బొళ్ళ వెంకట్ రెడ్డిలతో కలిసి గురువరాం వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో యల్లారెడ్డి గూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, చాణక్య, చిన్న, మేడి నవీన్, సాయిరాం, యూసుఫ్, రాజశేఖర్, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## 15 రోజులకు చేరిన కార్మికుల సమ్మె

*నార్కట్‌పల్లి, జులై 20 ప్రభాతవార్త*

తమ డిమాండ్లను తీర్చాలని కోరుతూ గ్రగామ పంచాయితీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె 15వ రోజుకు చేరుకుంది. నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని సమ్మె శిబిరంలో జిల్లా జెఏసి నాయకులు పాల్గొని అర్హులైన వారకి సహాయ కార్యదర్శులుగా నియామకంతో పాటు, కనీస వేతనాలు, రెగ్యులరైజేషన్ వంటి తమ న్యాయపరమైన డిమాండ్లను తర్చాలని, వెంటనే ప్రభుత్వం జెఏసి నాయకులను చర్చలకు పిలవాలని సిబ్బంది కోరారు. సిబ్బందికి ఉద్యోగ భద్రత, జవిత భీమా కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు నర్సింహ్మ, మంద యల్లయ్య, ఎండి గౌసుద్దీన్, మంద శంకర్ ,లింగాల నర్సమ్మ, మంద పరశురాం, యాదయ్య, మండల గ్రామ పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

*మునగాల, జూలై 20 ప్రభాతవార్త*



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి బాటసింగారం వద్ద డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించడానికి వస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరు కావ డానికి వెళ్తున్న బిజెపి కార్యకర్తలను గురువారం మండలంలో ముందస్తుగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని బిజెపి మండల భద్రంరాజు కృష్ణప్రసాద్ అన్నారు. గురువారం మండలంలో పోలీసులు బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయగా అరెస్టు అయిన అనంతరం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే బిజెపి పని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆదరణ కోల్పోయిందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి విజయం సాధించడం ఖాయమన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

*అనంతగిరి, జూలై 20 ప్రభాతవార్త*



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి బాటసింగారం వద్ద డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించడానికి వస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి వెళ్తున్న బిజెపి కార్యకర్తలను గురువారం మండలంలో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. మండలంలో పోలీసులు బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయగా అరెస్టు అయిన అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే బిజెపి పని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆదరణ కోల్పోయిందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి విజయం సాధించడం ఖాయమన్నారు. అరెస్టు అయిన వారిలో వంగవీటి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరెడ్డి, సిద్ధయ్య, పగిడి రామారావు తదితరులు ఉన్నారు.

# పార్టీ మారుతున్నామనే అసత్య ప్రచారాలు మానుకోవాలి

## పార్టీ కోసమే పనిచేస్తున్నాం

## అందరి మద్దతు మాకే ఉంది

*కోదాడ రూరల్, జూలై 20 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీలోకి మారుతున్నామనే అసత్య ప్రచారాలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యదర్శి యెర్నేని వెంకటరత్నంబాబు హెచ్చరించారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలోని కొందరు ముఖ్య నాయకులు తమ పబ్బం గడుపు కునేందుకు మేము, శశిధర్‌రెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీలో మారు తున్నట్లుగా మీడియా ద్వారా నియోజకవర్గ ప్రజల్లో అలజడి సృష్టిస్తున్నారని, అసత్య ప్రచారాలు మానుకోవాలని ఘాటుగా స్పందించారు. పార్టీ మారు తున్నామనే విషయాన్ని ఖండిస్తూ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలను కప్పి పుచ్చుకోవడం కోసం పార్టీ మారు తున్నామనే విషయాన్ని తెరమీదకు తెస్తున్నారన్నారు. నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమం మొదలుకుని నేటి వరకు పార్టీ అభివృద్ధికి కృషి చేసిన శశిధర్‌రెడ్డి, జడ్పీటీసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు వారందకూ టిఆర్ఎస్‌లోనే ఉండి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ తెచ్చుకుని విజయం సాధిస్తామని ఆశాభావం



వ్యక్తం చేశారు. కొందరు స్వార్ధ రాజకీయ నాయకులు చెప్పే మాటలు నమ్మి మీడియా వారు అసత్య ప్రచారాలు మానుకోవాలని, మీ దృష్టికి వస్తే నేరుగా మమ్మల్ని సంప్రదించిన తరువాతే వార్తా ప్రసారాలు జరపాలని మీడియా మిత్రులను కోరారు. ఈ సమావేశంలో చిలుకూరు జడ్పీటీసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు గుండపునేని పద్మ నాగేశ్వరరావు, తిపిరిశెట్టి సుశీల రాజు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు రాయపూడి వెంకటనారాయణ, రామినేని సత్యనారాయణ, సుంకరి నాగయ్య, హసన్‌అలీ, రామాచారి, నాగేశ్వరరావు, సలిగంటి లక్ష్మణ్, కంచుకొమ్ముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు, కూలీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## కూలీలకు లంచ్ బ్యాగుల బహుకరణ

*కోదాడ రూరల్, జూలై 20 ప్రభాతవార్త*

రైతులు, రైతు కూలీల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వాన్ని దేనిని రాబోయే రోజుల్లో మూడోసారి అధికారంలోకి రావడానికి సిద్దంగా ఉన్నామని బిఆర్ఎస్ నియోజక వర్గ మాజీ ఇంచార్జి కన మ్రంతరెడ్డి శశిధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి యెర్నేని వెంకటరత్నంబాబు అన్నారు. గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్ నందు రైతు కూలీల అడ్డాలో 500 మందికి రైతు కూలీలకు లంచ్ బ్యాగులను ఉచితంగా బహుకరించి అనంతరం మాట్లాడుతూ దేశంలో మొదటిసారిగా 24 గంటలు రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిదేనాన్నరు. రైతులు, రైతు కూలీలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా రైతు కూలీలందరికీ లంచ్ బ్యాగు, క్యారేజ్ బాక్సు, వాటర్ బాటిల్‌లను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు జడ్పీ టీసి బొలిశెట్టి శిరీష నాగేంద్ర బాబు, కౌన్సిలర్లు గుండపునేని పద్మ నాగేశ్వరరావు, తిపిరిశెట్టి సుశీల రాజు, జిల్లా రైతు సమ న్వయ సమితి సభ్యులు రాయపూడి వెంకటనారాయణ, కంచుకొమ్ముల శంకర్, ఎస్‌కె మీరా, హసన్‌ఆలీ, బూరెల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం

*మునగాల, జూలై 20 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ముకు ందాపురం శివారులో గల ఇందిర అనాధ వృద్ధాశ్రమంలో మండల కేంద్రానికి చెందిన పెనుయేలు వర్షిప్ పెంటర్స్ ఆర్గనైజేషన్ అనే స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు, మానసిక వికలాంగులకు గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సంస్థ అధ్యక్షుడు సామ్యూల్ మాట్లాడుతూ పెనుయేలు సంస్థ నిర్వహించే సామాజిక కార్యక్రమాల్లో భాగంగా ఇందిర అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులు, మానసిక వికలాంగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి అన్నదానం చేయడం ఎంతో సంతోషదాయకమన్నారు. సంపాదనలో కొంత మేరకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఎంతో మానసిక సంతృప్తినిస్తుందన్నారు. ఇలాగే ఇలాంటి ఆశ్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, దాతలు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలన్నారు.




ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు రాజేష్, ప్రవీణ్, సుదర్శనం, ప్రభాకర్, ఉష, భిక్షం, సైదులు, లూకా, సుధాకర్, వీణ, కరుణ, పద్మ, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రాంపురంలో మొక్కల పంపిణీ

*మునగాల, జూలై 20 ప్రభాతవార్త*



మ ండల పరిధిలోని వెంకట్రాం పురం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన 9వ విడత హరితహారంలో భాగంగా నర్సరీలోని మొక్క లను గురు వారం గ్రామ సర్పంచ్ దొంగరి రమా శ్రీనివాసరావు, కార్యదర్శి జ్యోతిలు గ్రామ ప్రజలు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో విధిగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాద్యతలు చేపట్టాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతగానో ఉపయోగపడనున్నందున ప్రతి ఒక్కరు మొక్కల పెంప కంలో శ్రద్ద వహించాలన్నారు. హరిత తెలంగాణలో ప్రతి ఒక్కరు భాగ స్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

*కోదాడ టౌన్, జూలై 20 ప్రభాతవార్త*

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్క రించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్‌పిసి) ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో నియోజకవర్గ స్థాయి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన విధానాన్ని పునరుద్దరించడంతో పాటు జాతీయ విద్యా విధానం 2020ను రద్దు చేసి పిఆర్‌సి కమిటీని నియమించాలన్నారు. అదే విధంగా జూలై 1 నుండి ఐఆర్ ప్రకటించి ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు కల్పించి 317 జీవో భాదిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలంటూ భారీ ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుఎస్‌పిసి నాయకులు సిహెచ్. భిక్షం, యు. శ్రీనివాస్‌రెడ్డి, రామనర్సయ్య, నాగేశ్వరరావు, మండవ ఉపేందర్, పిచ్చయ్య, మోతీలాల్, సైదులు, బాబు, ఆంజనేయులు, కిషోర్‌బాబు, సుధాకర్, మాతంగి శ్రీనివాస్, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.







## సమస్యలు పరిష్కరించాలని డిపివోకు వినతి


*నడిగూడెం, జూలై 20 ప్రభాతవార్త*



ససమ్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం 15వ రోజుకు చేరుకుంది. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా కార్మికులు సమ్మె చేశారు. జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య గురువారం నడిగూడెం వచ్చిన సందర్భంగా కార్మికులు వినతి పత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి చొరవ చూపి సమ్మె విరమింప జేయాలని కోరారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్య నారాయణ మాట్లాడుతూ మల్టీపర్పస్ వర గ్కర్స్ విధానాన్ని రద్దు చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్,గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు చిమట నాగరాజు, కార్మికులు సుభాని, శ్రీకాంత్, నందిపాటి వెంకన్న గురవయ్య, నాగభూషణం, మధుసూదన్, తిరపయ్య, సక్కుభాయమ్మ పాల్గొన్నారు.

## హరితహారం మొక్కలు నాటాలి

*నడిగూడెం, జూలై 20 ప్రభాతవార్త*



వర్షాలు కురుస్తున్నందున హరితహారం మొక్కలు నాటి లక్ష్యాన్ని సాధించాలని జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య అన్నారు. గురువారం స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. రికారు లను పరిశీలించారు. గ్రామాలకు కేటాయించిన హరితహారం మొక్కలను నాటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పారిశుద్య కార్మికులు సమ్మె చేస్తున్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాలు కురు స్తున్నందున పారిశుద్యం పేరుకుపోకుండా నివారణ చర్యలు చేపట్టా లన్నారు. గ్రామాల్లో పారిశుద్య పనుల విషయమై ఎంపిడివో యర్రయ్య, ఎంపివో లింగారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పనులు కుంటు పడకుండా చూడాలన్నారు. ఇళ్ల పన్నుల వసూళ్ల విషయంలో శ్రద్ద చూపాలన్నారు. మండలానికి ఎన్ని హరితహారం మొక్కలు కేటాయించారో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# జోరు వానలో కొనసాగిన కార్మికుల సమ్మె

*గుండాల ప్రభాతవార్త:*



గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె జోరు వానలో కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ ప్రతినిధి ఇటికెల పరశురాములు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 15 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం చర్చలు జరపకపోవడం విచారకరమని అన్నారు. గ్రామ పంచాయతీలో పనిచేసిన సిబ్బంది నూటికి నూరు శాతం దళిత బహుజనలేనని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి స్పందించి పంచాయతీరాజ్ శాఖ మినిస్టర్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుళ్లాలని అన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ముందు వంట వార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూడిద రాములు, గిరిబాబు, శేఖర్, ప్రసన్న, కుమారు, లవకుమార్, నరసింహచారి మల్లయ్య, కొండయ్య, ఇందిరా భాగ్యమ్మ, శ్రీశైలం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న గ్రామ యువత

*గుండాల ప్రభాతవార్త:*



మండలంలోని తుర్కలశాపురం గ్రాంలో ఇటీవల అకస్మాత్తుగా చనిపోయిన ఉప్పుల మారమ్మ కుటుంబానికి ఆపన హస్తం అందించి ఆదుకోవడానికి గ్రామంలోని యువత ముందుకు కదిలారు. రెక్కాడితే డొక్కాడని మరామ్మ కుటుంబానికి అండగా నిలువాలనే మహెన్నత లక్ష్యంతో గ్రామంలోని యువత ఒకరికొకరు తోడై విరాళాలు పోగుచేసి బాధిత కుటుంబానికి సుమారుగా రూ.51,852 ఆర్థిక సహాయాన్ని, 25 కిలోల బియ్యాన్ని గురువారం అందజేశారు. గ్రామంలోని యువత గ్రామస్తుల సహాకారంతో ఆపద కాలంలో ఓ నిరుపేద కుటుంబాన్ని అక్కున చేర్చుకోవడానికి ముందుకు రావడమే కాకుండా ఇతర గ్రామాల యువతకు ఆదర్శంగా నిలవడం అభినందనీయమని స్థానిక ప్రజాప్రతినిధులు కొనియాడారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ అధ్యక్షుడిగా పక్కిరు కొండల్‌రెడ్డి

*భువనగిరి ప్రభాతవార్త:*





రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షుడిగా పకీర్ బాల్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 3150 డిస్టిక్ గవర్నమెంట్ డాక్టర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి అసిస్టెంట్ గవర్నర్ కుక్కల కొండ నిమ్మయ్య, డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి, న్యూక్లబ్స్ డెవలప్మెంట్ చైర్మన్, గడ్డం జ్ఞాన ప్రకాష్‌రెడ్డి హాజరయ్యారు. ఫౌండేషన్ చైర్మన్, కార్యదర్శిగా ఎండి.అనీఫ్ మెహమాన్, కోశాధికారిగా గుమ్ముల మల్లేశం, ఉపాధ్యక్షులుగా పోలీ శంకర్‌రెడ్డి, సర్వీస్ ప్రాజెక్ట్ చైర్మన్‌గా పగడాల జలంధర్‌రెడ్డి, యూత్ సర్వీసెస్ ర్యాకల శ్రీనివాస్, డైరెక్టర్లుగా డాక్టర్ అనిల్‌కుమార్‌రేఎడ్డి, ఎస్పీ ఉపేందర్‌రావులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పకీరు కొండల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ సంవత్సరంలో 100 హెల్త్ క్యాంపులు, పేద మహిళలకు 200 కుట్టు మిషన్లు, పేద బాలికలకు 100 సైకిలను, 200 సిమెంట్ బల్లాలను, వివిధ కార్యక్రమాలు క్లబ్ సభ్యుల సహకారంతో నిర్వహించాలని ప్రణాళిక చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్, జిల్లాల కొండల్‌రెడ్డి, దిడ్డి బాలాజీ, కొమ్మిడి రవీందర్‌రెడ్డి, ఎంపల్ల వెంకట్‌రెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి అధ్యక్ష కార్యదర్శులు, క్లబ్ సభ్యులు, రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి పోర్టు, అధ్యక్ష కార్యదర్శులు, రోటరీ క్లబ్ ఆఫ్ యాదగిరిగుట్ట అధ్యక్షులు, సభ్యులు, ఇన్నర్ వీల్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# గుండ్రాంపల్లి -ఏపూర్ రోడ్డు మలుపులో ఇరుక్కుపోయి ట్రాలీలారీ

## మలుపులో వాహనాలు తిరగలేక ఇబ్బందులు

*చిట్యాలరూరల్,జూలై 20,ప్రభాతవార్త*

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జాతీయ రహదారి పక్కన సర్వీస్ రోడ్డు నుండి ఏపూరు గ్రామానికి వెళ్లే రోడ్డులో మసీదు వద్ద మలుపులో తిరగలేక భారీ ట్రాలీ లారీ ఇరుక్కుపోయింది. ట్రాలీ లారీ ఎటూ కదలలేని పరిస్థితులు ఏర్పడటంతో ఆరోడ్డు వెంట వెళ్లే వాహనాల రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ఏపూరుకు వెళ్లే వాహనాలన్నీ వేరే రోడ్డులో వెళ్ళాయి. 190 టైర్ల ట్రాలీ లారీ సుమారు 500 టన్నుల



బరువున్న యంత్రాన్ని ఏపూరు గ్రామంలోని ఓ విద్యుత్ పవర్ ప్లాంట్ కు తీసుకువెళుతున్నారు. ఈ క్రమంలో ఆగ్రామానికి వెళ్లే రోడ్డులోని గుండ్రాంపల్లి మలుపు వద్ద ఇరుక్కుపోయింది. దాదాపు ఎనిమిది గంటలు తీవ్రంగా ప్రయత్నించి వెనక్కి తీశారు. దీంతో ట్రాలీ లారీని వెనక్కి తీసే క్రమంలో ఆరోడ్డు సమీపంలోని మురుగుకాల్వలతో పాటు, మంచినీటి పైపులైనులు, రోడ్డు కూడా దెబ్బతిన్నాయి. ఈమలుపు వద్ద ఇలాంటి సంఘటనలు ఇటీవల కాలంలో రెండుసార్లు చోటు చేసుకున్నాయి. ఈరోడ్డు సామర్థ్యానికి మించిన వందలాది వాహనాలు నిత్యం వెళ్తున్నాయని పలువురు తెలిపారు. ఈ అధికలోడుతో వెళ్తున్న వాహనాలతోనే గుండ్రాంపల్లి-ఏపూరు రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని ఆరోపించారు. రోడ్డు సామర్థ్యానికి మించిన వాహనాలు ప్రయాణించకుండా వెళ్లకుండా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, గుండ్రాంపల్లి నుండి ఏపూరు గ్రామానికి వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



## కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల దీక్షలు

*కట్టంగూర్, జూలై 20 ప్రభాతవార్త*



రాష్ట్రవ్యాప్తంగా గత 15 రోజులుగా జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె పరిష్కారం కోసం ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట జరుగుతున్న దీక్షలో వారు పాల్గొని మాట్లాడారు. 15వరోజు సమ్మెలో కార్మిక మండల అధ్యక్షులు కత్తుల రామలింగయ్య ,మండల ప్రధాన కార్యదర్శి పొన్న అంజయ్య, కానుగు వెంకన్న,తాటి కొండయ్య,చిలుముల రవి,పాలడుగు బాలు,బెల్లి లింగయ్య,జంజిరాల వెంకన్న,వేముల అంజయ్య.పురుషోత్తం. పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు

*కట్టంగూర్, జూలై 20 ప్రభాతవార్త*



కేంద్రహోంశాఖమంత్రి, బిజెపి రాష్ట్రశాఖ అధ్యక్షులు జిల్లాలోని బాటసింగారంలో డబుల్‌బెడ్ రూం ఇండ్లను పరిశీలించేందుకు వస్తున్న నేపథ్యంలో మండలంలోని బిజెపి నాయకులను కట్టంగూర్ ఎస్ఐ డి.రాజు ఆధ్వర్యంలో ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అరెస్టు అయిన వారిలో బిజెపి జిల్లా కార్యవర్గసభ్యులు పసుల సైదులు, మాజీ మండలపార్టీ అధ్యక్షులు ముదుసు బిక్షపతి,పాదూరి వెంకట్‌రెడ్డి,కత్తుల హనుమంతు,బసవోజు వినోద్, ఓరుగంటి హరిబాబు తదితరులు ఉన్నారు.

## ముందస్తు అరెస్టులు అక్రమం

*నార్కట్‌పల్లి, జులై 20 ప్రభాతవార్త*



పేదలకు జరుగుతున్న అన్యాయాన్ని బయటపెట్టడానికి పూనుకున్న బిజెపి ఛలో బాటసింగారం కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడానికి పోలీసులు భారతీయ జనతాపార్టీ నాయకులను , కార్యకర్తలను ఎక్కడిక్కడే ముందస్తు అరెస్టులు,గృహనిర్భంధం చేయడం అక్రమం అని నార్కట్‌పల్లి భాజపా సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కర్ రావు అన్నారు.గురువారం ఉదయాన్నే ఆయనతోపాటు భాజపా నాయకులను మందస్తు అరెస్టు చేసి నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించడం పట్ల వారు అసహనం వ్యక్తం చేసి పోలీస్ స్టేషన్ ముందు ప్రభుత్వం వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు.అరెస్టైన వారిలో గణేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీంలో విద్యార్థుల ఎంపిక

*సూర్యాపేట కల్చరల్, జూలై 20 ప్రభాతవార్త*



జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 1, 5వ తరగతుల్లో ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలకు గాను గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ లకీ డ్రా పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేశారు. 1వ తరగతిలో 94 మంది, 5వ తరగతిలో 98 మంది విద్యార్థులకు లాటరీ పద్ధతిలో ఎంపిక చేసినట్లు జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారిణి దయానందరాణి తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ మాట్లాడుతూ ఈ స్కీంలో ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులంతా ఈ పథకాన్ని సది వినియోగం చేసుకోవాలన్నారు. తమ పిల్లలను కార్పోరేట్ పాఠశాలల్లో మంచిగా చదివించుకోవాలన్నారు. లక్కీడ్రాలో ఎంపికైన 1వ తరగతి విద్యార్థులకు ఈ నెల 24, 5వ తరగతి విద్యార్థులకు 26వ తేదీన అలాట్‌మెంట్ ఆర్డర్ కాపీలను అందించనున్నట్లు తెలిపారు.

# ఈనెల 27న నల్లగొండలో ఉద్యోగ సదస్సు

### టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఎం.శ్రవణ్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

నూతన పిఆర్‌సి ఏర్పాటు,సిపిఎస్ రద్దు,నూతన ఈహెచ్ఎస్ పెండింగ్ సమస్యల సాధనకై ఈనెల 25 ఉదయం 11 గంటలకు పట్టణంలోని టీఎన్జీవోస్ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యోగ సదస్సు నిర్వహిస్తున్నట్లు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఎం.శ్రవణ్‌కుమార్ తెలిపారు. గురువారం టీఎన్జీవోస్ జిల్లా కార్యాలయంలో ఉద్యోగ సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జులై 1 తేదీ 2023 సంవత్సరం నుండి జరిగే నూతన పేరివిజన్ కమిటీఏర్పాటు చేసి వెంటనే మధ్యంతర భృతని మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని కొన సాగించాలని తెలిపారు. సాగర్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు వెంటనే ఇండ్లను కేటాయించాలన్నారు. పెండింగ్‌లోఉన్న కారుణ్య నియామకాలను చేపట్టాలని కోరారు. ఉద్యోగుల జీతభత్యాలను ప్రతి నెల మొదటి తేదీన ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ డిఏలను, సాధారణ బదిలీలను చేపట్టాలని డిమాండ్‌చేశారు. జీవో 317 అమలు వల్ల నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఈఉద్యోగ సదస్సుకు ఉద్యోగ మిత్రులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈసదస్సుకు టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్, మారంజగదీశ్వర్ హాజరవుతారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కే కిరణ్ కుమార్, సహాధ్యక్షులు కే.దయాకర్‌రావు, కోశాధికారి ఏం.జయరావు, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె జానీమియా, డి.శ్యామ్, ఎన్.ఆకాష్‌వర్మ, అనంతరావు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సి.జగన్,ఎండి.ఖదిర్, కేంద్ర కమిటీ సభ్యులు సిహెచ్ నరసింహాచారి, మురళి ,మాధవి ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.






## బిఎల్‌వోలు ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలి

నిడమనూరు, జూలై 20 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో గురువారం బిఎల్‌వోలు, బిఎల్‌వో సూపర్‌వైజర్లకు ఎన్నికలపై శిక్షణ కార్యక్రమాన్ని తహసీల్దార్ ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల విధుల పట్ల బిఎల్‌వోలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దన్నారు. బిఎల్‌వో యాప్‌పై శిక్షణ, ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపు, విచారణ వంటి అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి లీల, ఎన్నికల డిటి హరికృష్ణ, బిఎల్‌వోలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో పేలిపోయే ట్రాన్స్‌ఫారాలు, కాలిపోయే మోటార్‌లు

### .......ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట,20జులై,ప్రభాతవార్త:



రైతులు ఆలోచించి రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని ,మూడు గంటల కరెంటు అందించే పార్టీ కావాలా,3పంటలకు 24గంటల ఉచిత విద్యుత్ అందించే బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలో రైతులు ఆలోచన చేయాలని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం రైతులకు ఉచిత కరెంటుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపుమేరకు చందంపేట మండలం పోలేపల్లి రైతు వేదికల వద్ద రైతులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాం లో పేలిపోయే ట్రాన్స్‌ఫారాలు, కాలి పోయే మోటార్‌లు వ్యవసాయ దుస్థితిని రైతులు ఇంకా మరువలేదని ,తెలివిలేని కాంగ్రెస్ నాయకులు 3గంటల కరెంటు సరిపోతుందని అనడం రైతుల పట్ల,వ్యవసాయం పట్ల కాంగ్రెస్ వైఖరి తేటతెల్లమవుతుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధే ధ్యేయంగా 11విడుతల్లో 72వేల కోట్లు రైతు బంధు అందించిందని, 12వేల కోట్లు ఖర్చు చేస్తూ24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తుందని ,రైతుబీమా సౌకర్యం కల్పించడమే కాకుండా వ్యవసాయ అభివృద్ధికి అనేక పథకాలను ప్రవేశ పెడుతుందన్నారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే వ్యవ సాయం అంధకారం అవుతుందని, రైతుల పరిస్థితి దుర్భరంగా మారు తుందని అన్నారు. రైతులు కాంగ్రెస్ మభ్య పెట్టే మాటలకు మోసపోయి ఇబ్బందు లకు గురికాకుండా అన్న దాతను ఆదరించే బిర్ఎస్‌కే చేయూతనివ్వాలని రవీంద్రకుమార్ పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొందేటి మల్లారెడ్డి, ,రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, రమావత్ మోహన్ కృష్ణ, గోసుల అనంతగిరి కేతావత్ లక్ష్మణ్‌నాయక్, కేతావత్ శంకర్‌నాయక్, ముత్యాల రవి, జక్కుల మున్నయ్య, రవి, నాగార్జున్ అర్జున్ సింగ్, కొండల్‌రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, శ్రీశైలం,సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## జన ఆరోగ్య సమితి సమావేశం

నాంపల్లి, జూలై 20 ప్రభాతవార్త



జన ఆరోగ్య సమితి కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ ఎంపిపి ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి అధ్యక్షతన గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుతున్న వైద్యసేవలపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మండల ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానిక తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను ఎలా ఎదుర్కోవాలి, వాటి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో వైద్యాధికారి ఇక్బాల్, సుంకిశాల సర్పంచ్ బషిపాక రాములు, నర్సింహులగూడెం సర్పంచ్ బలుగురి విష్ణు, సపావత్ సర్దార్, జెల్లల సైదులు, సిడిపిడివో లావణ్య, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నారాయణపురంలో బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

సంస్థాన్‌నారాయణపురం, జూలై 20 ప్రభాతవార్త



బాటసింగారంలో నిర్మించిన రెండు పడకల ఇండ్ల నిర్మాణాలను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గురువారం పర్యటిస్తున్న సందర్భంగా పోలీసులు ముందస్తుగా మండలంలోని పలువురు బిజెపి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసు తీరును బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. సిఎం కేసిఆర్ అక్రమ అరెస్టులతో చేసిన తప్పులును కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాడని, రానున్న ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యరకమంలో కొన్‌రెడ్డి నర్సింహా, జక్కలి విక్రమ్, ఆత్మూరి గిరి, ఉప్పరగోని సంజీవ, జక్కలి రాజు, కిరణ్, జోహార్, వెంకటేశం, ప్రవీణ్, రాజు, రాకేష్, గిరి, నాగరాజు, శంకర్, వెంకటేశం, శ్రీను, మంజునాథ్‌రెడ్డి, సాయికిరణ్, సందీప్ తదితరులున్నారు.

## ఈదురు గాలులకు కూలిన భారీ చెట్లు

సంస్థాన్‌నారాయణపురం, జూలై 20 ప్రభాతవార్త



గత మూడు రోజులుగా కురుస్తున్న ఈదురు గాలులతో కుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లోని వీధులన్నీ చిత్తడిగా మారి ప్రమాదకరంగా మారాయి. పలు గ్రామాల్లో ఈదురు గాలులకు చెట్లు విరిగిపోయాయి. గాంధీనగర్ తండాకు వెళ్లే రోడ్డులో ఈదురు గాలులకు రోడ్డు పక్కన ఉన్న చెట్లు కూలిపోయి రోడ్డుపై అడ్డంగా పడిపోయాయి. దీంతో రాకపోకలు ఇబ్బందులు పడుతున్నారు.

## కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

పెద్దవూర, జూలై 20 ప్రభాతవార్త:



తెలంగాణ గ్రామ పంచా యతీ ఉద్యోగ కార్మిక సంఘాల రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు 15వ రోజు సమ్మెలో భాగంగా నల్లగొండ జిల్లా పెద్దవూర మండల గ్రామపంచాయతీ కారి ్మకుల వర్షాన్ని కూడ లెక్కచేయ్యకుండా ఎదో ఒకటి న్యాయం జరిగేదాక సమ్మెను ఆపేదిలేదని అన్నారు. కావాలంటే సమ్మెను మరింత ఉద్రుతం చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో పెద్దవూర మండల సిఐటియు యూనియన్ అధ్యక్షులు కొం డ్రెడ్డి మంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఊర ప్రభాకర్, మండల నాయకులు వేణు, కృష్ణ, చెన్నారెడ్డి, లాలు, సత్యం, ఈదయ్య, యాదమ్మ, పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్, జూలై 20 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం జైకేసారం గ్గఆమానికి చెందిన బోదాసు అనిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగులేకపోవడంతో 2007 పూర్వ విద్యార ఉధలు తమవంతు సహాయంగా సమకూర్చిన రూ.26 వేల ఆర్థిక సహాయంను మృతురాలి పిల్లలకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రంలో బండమీది సైదులు, అన్నం రాములు, ఎడ్ల శ్రీను, బోదాసు అశోక్, గంగదేవి సైదులు తదితరులున్నారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు


గురువారం సాయంత్రం బిజెపి నాయకుల ముందస్తు అరెస్టును నిరసిస్తూ మర్రిగూడ చౌరస్తాలో సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

*మర్రిగూడ, జూలై 20 ప్రభాతవార్త*

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి బాటసింగారం వద్ద డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించడానికి వస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి వెళ్తున్న బిజెపి కార్యకర్తలను గురువారం మండలంలో ముందస్తుగా అరెస్టు చేశారు. మండలంలో పోలీసులు బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయగా అరెస్టు అయిన అనంతరం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే బిజెపి పని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆదరణ కోల్పోయిందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి విజయం సాధించడం ఖాయమన్నారు. అరెస్టు అయిన వారిలో పగిళ్ల లింగస్వామి, రాజేందర్‌నాయక్, కొడాల వెంకటరెడ్డి, కొడాల అల్వాల్‌రెడ్డి, జమ్ముల వెంకటేష్‌గౌడ్, ఎలిమినేటి సత్తిరెడ్డి, మెండు దీపికారెడ్డి, నరేష్, శ్రీకాంత్, రాంబాబు, సాయిరమేష్, శేఖర్, వెంకటంపేట బాలయ్య, పరశురాం ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ శేఖర్‌రెడ్డి, సిబ్బంది రహీద్, సైదులు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా

## బిజెపి నాయకుల అరెస్టు

*చిట్యాల, జూలై 20 ప్రభాతవార్త*



బాటసింగారంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పరిశీలనకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాటసింగారం కార్య క్రమానికి వెళ్తున్న బిజెపి నాయకులను చిట్యాల పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు పూర్తయినా కేంద్రం ప్రభుత్వం లక్ష వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వానికి అందించినా నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్‌ల పంపిణీ చేయకపోవడం సిగ్గుచేటన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్, కూరెళ్ల శ్రీనివాస్, చికిలంమెట్ల అశోక్, కన్నెబోయిన మహాలింగం, కోళ్ల స్వామి, కంభంపాటి సతీష్, జోగు శేఖర్, ఎండి సలీం, జిట్టా విష్ణు ఉన్నారు.

## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

*కనగల్, జూలై 20 ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుసు ్తన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతేనే తప్ప బయటకు రావద్దని ఎస్ఐ అంతిరెడ్డి సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురు స్తున్న వర్షాలతో పాటు మరింతగా వర్షాలు పెరిగే అవకాశం ఉ ందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్న నేపథ్యంలో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలన్నారు. రైతులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ వైర్లు ముట్టుకోవద్దని, పిల్లలు వర్షంలో ఆడేందుకు బయటకు వెళ్తుంటారని, తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు. చేపల వేటకు వెళ్లే వారు జాగ్రత్తగా ఉండాలన్నారు. వాహనదారులు పరిమిత వేగం పాటిస్తూ ప్రయాణించాలని తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలన్నారు. ఉరుములు, మెరుపులు వచ్చే క్రమంలో చెట్ల కింద ఉండవద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే డయల్ 100, పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## వర్షాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

*మర్రిగూడ, జూలై 20 ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుసు ్తన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతేనే తప్ప బయటకు రావద్దని ఎస్ఐ కె. రంగారెడ్డి సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో పాటు మరింతగా వర్షాలు పెరిగే అవకాశం ఉ ందని వాతావరణశాఖ అధికారులు పేర్కొంటున్న నేపథ్యంలో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలన్నారు. రైతులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ వైర్లు ముట్టుకోవద్దని, పిల్లలు వర్షంలో ఆడేందుకు బయటకు వెళ్తుంటారని, తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు. చేపల వేటకు వెళ్లే వారు జాగ్రత్తగా ఉండాలన్నారు. వాహనదారులు పరిమిత వేగం పాటిస్తూ ప్రయాణించాలని తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలన్నారు. ఉరుములు, మెరుపులు వచ్చే క్రమంలో చెట్ల కింద ఉండవద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే డయల్ 100, పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## ఒక్క రోజు శిక్షణ

*నార్కట్‌పల్లి, జులై 20 ప్రభాతవార్త*



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్స్ చేత మండలం లోని అన్ని పోలింగ్ స్టేషన్ బిఎల్ఓల, బిఎల్ఓ సూపరవైజర్లకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మండల తహశిల్దార్ సైదులు తెలిపారు. రానున్న ఎన్నికలకు సన్నాహకాలుగా సిబ్బందిని సిద్ధం చేస్తున్నా మని అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలని, రెండవ స్పెషల్ సమ్మరీ రివిజన్ 2023 మరియు అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని ఓటరు నమోదు మరియు బిఎల్ఓ యాప్ గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయబ్ తహశిల్దార్ , 58 బిఎల్వోలు,6 బిఎల్ఓ సూపర వైజర్లకు ఐదుగురు మాస్టర్ ట్రైనర్స్ శిక్షణను ఇచ్చారు.

## దివీస్ సహకారంతో గ్రంధాలయ నిర్మాణం

*చౌటుప్పల్, జూలై 20 ప్రభాతవార్త*



గ్రామాల అభివృద్ధికి దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని నేలపట్ల సర్పంచు వేణు గోపాల్, ఎంపిటిసి తడక పారిజాత మోహన్‌లు అన్నారు. దివీస్ యాజమాన్యం సౌజన్యంతో గ్రామాభివృద్ధి కోసం రూ.7.70 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన గ్రంధాలయ భవన నిర్మాణ పనులను గురువారం సర్పంచు, ఎంపిటిసిలు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివీస్ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తామని, నిధులు మంజూరు చేసిన పరిశ్రమ యాజమాన్యంకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు రంగం అంకాలు, వార్డు సభ్యులు గంజి లింగేశ, పిల్లలమర్రి లలిత, తడక స్వాతి, బుట్టి శ్రీనివాస్, పాలమాకుల యాదయ్య, కార్యదర్శి బ్రహ్మణి, సింగిల్‌విండో డైరెక్టర్ పబ్బతి వెంటకయ్య, గ్రామస్తులు, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.




## మెరుగైన సేవలందిస్తే గుర్తింపు తప్పక లభిస్తుంది

*నార్కట్‌పల్లి, జులై 20 ప్రభాతవార్త*



ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తే మంచి గుర్తింపు తప్పక లభిస్తుందని నార్కట్‌పల్లి ఎస్సై సైదాబాబు అన్నారు. గురువారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకు 116వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖాతాదారులకు మెరుగైన సేవ లందించాలని సిబ్బందికి సూచించి బ్యాంకు సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వార్సికోత్సవాన్ని పురస్కరించుకుని బ్యాంకు వారు పోలిస్ స్టేషన్ కు వాటర్ ఫిల్టర్‌ను అందజేశారు. సేవా కార్యక్రమాలు చేయడం వలన ఎంతో గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. కార్య క్రమంలో అసిస్టెంట్ మేనేజర్ గుగులోతు వరస్వామి, బోడపట్ల సతీష్, స్పెషల్ అసిస్టెంట్ చింతపల్లి లింగారెడ్డి, ఎఎస్ఐ నర్సిరెడ్డి, క్యాషియర్ బోమ్మ ధనమ్మ, భాషపాక మల్లేష్, ఓం ప్రకాశ్, నర్సింహ్మాచారి పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే చిరుమర్తి

*కట్టంగూర్, జూలై 20 ప్రభావార్త*



నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య గురువారం మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన దాసరి శంకర్ చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, మల్లారం సర్పంచి దాసరి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎం భాస్కర్ సేవలు చిరస్మరణీయం

### ఘనంగా సన్మానించిన లయన్స్‌క్లబ్‌సభ్యులు,ఉపాధ్యాయులు

*కట్టంగూర్, జూలై 20 ప్రభాతవార్త*

మండలంలోని దుగినవెల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొగుళ్లపల్లి భాస్కర్ పదోన్నతిపై చండూరు మండలంలోని బోడంగిపర్తి పాఠశాలలకు ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయునిగా వెళ్లడంతో గురువారం ఆ పాఠశాలలో భాస్కర్‌ను జిల్లా లయన్స్‌క్లబ్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ భాస్కర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు, అంగన్‌వాడీ చిన్నారులకు పలకలు, నోట్‌బుక్స్, పెన్సిల్స్, షార్ప్నస్, ఎరైజర్స్, స్వీట్స్ చాక్లెట్స్ పంపిణీచేశారు. ఈ కార ్యక్రమంలో మండల విద్యాధికారి మేక నాగయ్య, పామన్‌గుండ్ల జిహెచ్ఎం కె.రాధిక, జిహెచ్ఎం కె.భద్రీనారాయణ, లయన్స్‌క్లబ్ నల గొండ అధ్యక్షులు లయన్ ఎల్వీకుమార్, కార్యదర్శి లయన్ మందడి నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులు లయన్ నిమ్మల పిచ్చయ్యగౌడ్, లయన్ ఎర్రమాద అశోక్, కోశాధికారి లయన్ సత్యనారాయణ వీరవెల్లి, లయన్ గట్టుపల్లి రవీందర్‌రెడ్డి, లయన్ చండీకేశ్వర్ పున్న, కక్కిరేణి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఔషధ కేంద్రాలుగా సహకార సంఘాలు

## - 'జన్ ఔషధి' పేరిట దుకాణాలు ఏర్పాటు
## - త్వరలో మార్గదర్శకాలు విడుదల

**ప్రభాతవార్త-నల్లగొండ:** ఇన్నాళ్లు అన్నదాతలకు అవసరమైన సేవలందిస్తూ వారికి అండగా నిలుస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘాలు తాజాగా మెడికల్ రంగంలోకి అడుగిడనున్నాయి. వ్యవసాయాధారిత సేవలు అందించే ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘాలు (పిఎసిఎస్)లో ఇకపై ఔషధాలూ విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వీటి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జన ఔషధి మెడికల్ షాపుల ఏర్పాటు చేయనుంది. తద్వారా చౌకగా లభించే జనరిక్ ఔషధాలను సహకార సంఘాల ద్వారా గ్రామీణులకు చేరవేయనుంది. ఈ మేరకు వ్యాపార పరంగా లాభాల బాటలో పయనిస్తున్న పిఎసిఎస్‌ల నుంచి ప్రతిపాదనలు స్వీకరించినట్లు తెలుస్తోంది. ఔషధ విక్రయాలు, ఫార్మసీ లైసెన్సులకు సంబంధించి మార్గదర్శకాలు త్వరలో విడుదల కావొచ్చునని సహకార శాఖ అధికారులు తెలిపారు. ఇప్పటికే ఔషధాలు పట్టణాలు, నగరాలకే పరిమితమయ్యాయి. సహకార సంఘాల ద్వారా ఔషధాలను అందిస్తే గ్రామీణులకు ఉపయుక్తంగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

**తీరనున్న ఆర్థిక భారం..**గ్రామీణ ప్రాంతాలలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు చాలామంది ఉన్నారు. ఖరీదైన ఔషధాలు కొనుగోలు చేయడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈనేపథ్యంలో చౌకగా లభించే జనరిక్ ఔషధాలను గ్రామీణుల చెంతకు తీసుకురానుంది. 'జన్ ఔషధి' పేరిట ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో దుకాణాలను ఏర్పాటు చేయనుంది. 'జన్ ఔషధి' దుకాణాలు అందుబాటులోకి వస్తే గ్రామీణులకు కొనుగోలు భారం తీరిపోనుంది. అయితే ఔషధ దుకాణాలు ఏర్పాటు చేయడానికి ఫార్మసీ లైసెన్స్ తప్పనిసరి.




సహకార సంఘాల్లో 'జన్ ఔషధి'లకు ఫార్మసీ లైసెన్సులు ఎలా అనేది కేంద్రం నిర్ణయించాల్సి ఉంది. ఫార్మసిస్టులను నియమించుకొని ఈ దుకాణాలను ఏర్పాటు చేసే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**మార్గదర్శకాలు ఔషధ దుకాణాలు ప్రారంభం...** సహకార సంఘాల్లో జనరిక్ ఔషధ కేంద్రాల ఏర్పాటుకు కే ంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని. మార్గదర్శకాలు అందగానే ఔషధ దుకాణాలు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా సహకార అధికారులు చెబుతున్నారు.

**జనరిక్‌పై అపోహవద్దు...** జనరిక్ మెడిసిన్ అంటే నాణ్యమైనవి కావేమోనని, వాటితో జబ్బులు తగ్గవనే అపోహ ప్రజల్లో ఉంది. ఇది వాస్తవం కాదంటున్నారు వైద్యులు. పేరున్న కంపెనీల మెడిసన్ సైతం జనరిక్‌లో తక్కువ ధరకే లభిస్తాయి. బిపి, షుగర్ వంటి దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు ఇవి ఎంతో ఉపయోగకరం. అయితే, వాటిని సొంతంగా వాడకుండా ప్రిస్క్రిప్షన్‌లో సూచించిన మాదిరిగానే వాడితేనే ప్రయోజనకరంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.





# ఎల్రక్టానిక్ ఓటింగ్ మిషన్(ఈవీఎం)లపై అందరికీ అవగాహన కల్పిస్తాం


## - ఓటు హక్కు సంచార ప్రదర్శన రథాన్ని ప్రారంభించిన కలెక్టర్

**భువనగిరి ప్రభాతవార్త:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్(ఈవీఎం)లపై అందరికీ అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈవీఎం ప్రదర్శన ద్వారా ఓటు హక్కు వినియోగంపై ఏర్పాటు చేసిన సంచార ప్రదర్శన రధాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్స్‌ల గురించి తెలుసుకోవాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో, ఆలేరు తహసిల్దార్ కార్యాలయంలో మొత్తం మూడు ఈవీఎం అవగాహన కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ అవగాహన కేంద్రాలలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగం, మనం వేసే ఓటు ప్రక్రియ గురించి తెలుసుకోవచ్చని అన్నారు. జిల్లాలో భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు సంబంధించి నియోజకవర్గానికి ఒకటి చొప్పున(2) మొబైల్ అవగాహన కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఓటు వేయు విధానంపై ప్రజలకు అవగాహన కోసం క్షేత్రస్థాయిలో మొబైల్ వాహనాల ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ప్రజలందరూ అవగాహన కేంద్రాలు, మొబైల్ వాహనాల ద్వారా వారి యొక్క సందేహాలను నివృత్తి చేసుకొని నమూనా ఓటు హక్కును వనియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఏ.భాస్కరరావు, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, భువనగిరి తహసిల్దార్ వెంకటరెడ్డి, రాజకీయ ప్రతినిధులు బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి బంటు రామచంద్రయ్య, జిల్లా కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.నాగేశ్వరాచారి, డిప్యూటీ తహసిల్దార్ సురేష్, శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షంతో రాజాపేటలో అయోమయం

## - నిండుతున్న చెరువులు, పారుతున్న వాగులు
## - అప్రమత్తమైన అధికారులు, పోలీసులు
## - ఒకేరోజు 17.6 సెంటీమీటర్ల రికార్డ్ వర్షపాతం నమోదు

**రాజాపేట ప్రభాతవార్త:** మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షంతో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. అప్పటివరకు తీవ్ర ఎండలు ఉండగా బుధ, గురువారాల్లో ఎడతెరిపిలేని వానలతో వాతావరణం ఒక్కసారిగా తీవ్రంగా చల్లబడడంతోపాటు వాగులు పారుతుండడం, చెరువులు నిండడం జరిగిపోయాయి. బుధవారం ఒక్కరోజే పాముకుంట పరిధిలో 17.6 సెంటీమీటర్ల వర్షపాతం, రాజాపేట పరిధిలో 14 సెంటీమీటర్ల వర్షపాతం నమోదై రికార్డ్ స్థాయిలో చేరుకుందని ఏవో మాధవి చెప్పారు. అతిపెద్ద చెరువు కుర్రారం, జాల చెరువులు నిండిపోగా బొందుగుల ఇతర చెరువుల 75% నీటితో నిండిపోయాయి. దూది వెంకటాపురం, కురారం, జాల వాగులు నీటితో పారుతుండగా ఒక దశలో దాటేందుకు కూడా ప్రమాదకరంగా మారాయి. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహసిల్దార్ పొదిల రవికుమార్, ఎస్ఐ సుధాకర్‌రెడ్డి,





ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, రెవెన్యూ ఉద్యోగులు పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. జాల, కుర్రారం, దూది వెంకటాపురం వాగుల వద్ద భారీ కేడ్లు ఏర్పాటు చేసి జాగ్రత్తలు తీసుకున్నారు. జాల గ్రామంలో పాత ఇంటి గోడ కూలి రైతు మొగిలి ఇస్తారికి చెందిన 2లేగ దూడలు మట్టిలో కూరుకుపోగా పరిస్థితిని గమనించి మట్టిని తొలగించడంతో ఒక లేగ దూడ బతకగా, మరొక లేగ దూడ మృతి చెందింది. ఆవులకు గాయాలయ్యాయి. పాత మట్టి ఇండ్లలో నివసించకూడదని అధికారులు కోరారు. ఇనుప విద్యుత్ స్థంబాల వద్ద జాగ్రత్తగా ఉండాలని కోరారు. మరో రెండు రోజులపాటు వర్షాలు ఉంటాయని, వాతావరణ శాఖ తెలపడంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరుతున్నారు.

# యాదాద్రి దేవస్థానంలోని గోశాలలో గోవుల ఘోష

## - గోశాలలో ఆవులకు సరిపడా షెడ్ల నిర్మాణం లేక వర్షంలో తడుస్తున్న వైనం





**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయ గోశాల ఆలయానికి మూడు కిలోమీటర్ల దూరంలో మల్లాపురం గ్రామం మార్గంలో సుమారు 12 ఎకరాల 12 కుంటల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. ఈ దేవాలయానికి వచ్చిన భక్తులు వారి మొక్కులు తీర్చుకోవడానికి గోవులను దానంగా ఆలయానికి అప్పజెప్పారు. అలా వచ్చిన గోవులను ఆలయ గోశాలలో ఉంచి సంరక్షిస్తూ ఉంటారు. ఈ గోశాలలో ప్రస్తుతానికి సుమారు 226 గోవులు ఉండగా ఇక్కడ కేవలం నాలుగు షెడ్లు మాత్రమే నిర్మించారు. ఒక్కొక్క షెడ్‌లో 25 ఆవులను ఉంచాల్సి ఉంటుంది. అయితే షెడ్లు సరిపడా లేనందున నాలుగు షెడ్లలో కలిపి మొత్తం 226 గోవులను ఒకే స్థానంలో ఉండడంతో గోవులు ఒకదాన్ని ఒకటి పొడుగుకోవడం, అంతేకాకుండా పరిశుభ్రత లేకపోవడంతో ఆవులకు అనారోగ్యం ఏర్పడే అవకాశం ఉన్నది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అక్కడ ఉన్న గోవులను సరిపడా షెడ్లు లేనందున గోశాల బటయ ప్రాంతంలో ఉంచడంతో అక్కడ పూర్తిగా నీరునిలిచిపోయి బురద, రొంపి కావడంతో ఆవులు చలికి వణుకుతూ అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉన్నందున ఆలయ అధికారులు వెంటనే స్పందించి సరిపడా షెడ్ల నిర్మాణం, ఖాళీ స్థలంలో సిమెంట్‌తో కూడిన బెడ్ వేయడంతో ఆవులకు పరిశుభ్రత ఉండి సురక్షితంగా ఉండే అవకాశం ఉన్నది. ఇకనైనా ఆలయ అధికారులు వెంటనే స్పందించి గోశాలలోని ఆవుల సంరక్షణపై వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు, భక్తులు కోరుకుంటున్నారు.

# హిందూ ముస్లీంలు కలిసి జరుపుకునే పండుగ మొహారం

## - ఇస్లామిక్ సంవత్సరం ప్రారంభం



**వలిగొండ, ప్రభాతవార్త :** మన దేశంలో హిందూ ముస్లీంలు బాయి బాయి అనే నినాదానికి నిజం చేస్తూ కలిసి మెలిసి జరుపుకునే ఏకైక పండుగ మొహారం, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో హిందూ, ముస్లీంలు వావి వరుసలతో పిలుపుకుని కలిసికట్టుగా ఉంటారు. ముస్లీంలు సాంప్రదాయంగా పాటించే ఇస్లామిక్ సంవత్సరం గురువారం నుండి ప్రారంభమైంది. ఇస్లామిక్ సంవత్సరం మొహారంతో ప్రారంభమవుతుంది. గ్రామాల్లో పీర్లను ప్రతిష్టిస్తారు. ముస్లీం మతస్తు హిజరీశకం 1444వ సంవత్సరానికి చేరుకుంది. చంద్రమాసం ప్రకారం ఇస్లామిక్ క్యాలెండర్ మొహారం 1వ తేదీని సంవత్సరాదిగా చెక్కించడం ఆనవాయితీగా వస్తుంది. మహ్మద్ ప్రశక్త మనువడు ఇమామ్ హుస్సేన్ ఇస్లాం ధర్మాన్ని కాపాడడానికి చేసిన యుద్ధంలో మృతి చెందడానికి దీనికి ప్రతీకగా ముస్లీం మొహారం మాసం అంత విషాదాన్ని పాటిస్తూ మొహారాన్ని జరుపుకుంటారు. తెలంగాణలోని ప్రతి పల్లెలో పీర్ల పండుగ అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. మొహారం మాసం నెలవంక కనిపించిన తరువాత పీర్ల కొట్టంలో పెట్టేలను క్రిందకు దించి మరుసటి రోజు పీర్లను నెలబెడుతారు. పీర్ల కొట్టం ఎదురుగా అల్వాను తవ్వి రాత్రిళ్ళులో మంటలు పెట్టి సాంప్రదాయ పద్ధతిలో అల్వా చుట్టూ అసేయ్‌దులా అని ఆపటలు పడుతూ ఆటలు ఆడుతుంటారు. కోరికలు తీరని వారు పేర్లకు మొక్కుల అప్పు జెపితే తమ కోరికలు నేరవేరుతాయని మటికీలు రూపంలో ఊదు బెల్లంతో ఉట్టీలతో తమ మొక్కులను అప్పుజెప్పుతారు. పేర్ల పండుగను చివరి రోజు ఇంటింటికి వెలుతాయి. ఈ నెల 29 మొహారం చివరి రోజు సాయంత్రం ప్రధాన కూడళ్ళలో ఊరేగింపు నిర్వహిస్తారు. మొహారం రోజు ప్రతి గ్రామంలో జాతర సాగుతుంది.

**వలిగొండలో ప్రత్యేక ఉంది ..** వలిగొండకు పేరు వలిభాగ పేరు మీదనే వచ్చిందని ప్రతీది. వలిభాష పేరును నిలబెట్టిన రాజు నుండి భక్తులు అనేక సంఖ్యలో వచ్చి మొక్కులు అప్పుజెప్పుకుంటారు.

# ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ

## : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

తుంగతుర్తి 20 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు మన ఊరు-మన బడి కార్యక్రమం కింద నిధులు కేటాయించి పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతులను నెలకోల్పేందుకు కృషి చేస్తుందని స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెలుగుపల్లి ప్రాథమిక పాఠశాలలో మన ఊరు-మన బడి పథకం కింద రూ.22 లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. దీనిలో భాగంగానే విద్యా రంగానికి నిధులు కేటాయించి



విద్యారంగాన్ని అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం కింద నిధులు ప్రభుత్వం కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని అన్నారు. పేద విద్యార్థుల కోసం అనేక గురుకుల పాఠశాలలను స్థాపించి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని దీంతో రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల కోసం సన్న బియ్యం, ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన, నాణ్యమైన విద్య, పౌష్టికాహారం వంటి విద్యాభివృద్ధికి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వైద్య కళాశాలలు ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అశోక్, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడిఓ భీంసింగ్, ఎంఈఓ లింగయ్య, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రామచంద్రారెడ్డి, నాయకులు రాములుగౌడ్, వైస్ ఎంపిపి శ్రీశైలం యాదవ్, సర్పంచ్ వెంకన్న, ఎంపిటిసి కవిత కుమార్, పాఠశాల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రజల రవాణా సౌకర్యం కోసం మూసీనదిపై బ్రిడ్జి నిర్మాణం

## -సూరేపల్లి వద్ద బ్రిడ్జి కోసం స్థల పరిశీలన

భువనగిరి ప్రభాతవార్త:

మండలంలోని సూరేపల్లి వద్ద సూరెపల్లి-శివారెడ్డి గూడెం(భూదాన్‌పోచంపల్లి) మూసినదిపై బ్రిడ్జి నిర్మాణంలో మరో అడుగు ముందుకు పడింది. మూసినదిపై బ్రిడ్జి నిర్మించాల్సిన ప్రాంతంలో పంచాయతీరాజ్ అధికారులలు స్థల పరిశీలన జరిపారు. 2018 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఇచ్చిన హామీలో భాగంగా మూసినదిపై బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం లభించింది. ఇటీవల రూ.2.25కోట్లకు బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు మంజూరు కావడంతో మూసినదిపై బ్రిడ్జి నిర్మాణం కోసం స్థలాన్ని అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్‌ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు మాట్లాడుతూ.. ఇక ఇక్కడి ప్రజలు, వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా మూసినదిపై బ్రిడ్జిని నిర్మిస్తున్నామని అన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతాలోపాలు జరగకుండా అధికారులు పరిశీలిస్తున్నారని అన్నారు. అధికారులతో మూసీనదిపై సర్వే చేయించి స్థలాన్ని గుర్తించి, వాటిపై బ్రిడ్జిలుగా నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ డీఈఈ గిరిధర్, సర్పంచ్ బొడ్డు లక్ష్మిమైసయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్, మాజీ సర్పంచ్ కునూరు ఆంజనేయులు, గ్రామశాఖ అధ్యక్షులు హాలవత్ రెడ్డినాయక్, కొండూరి సత్యనారాయణ గౌడ్, నాయకులు కేతావత్ సుధాకర్ నాయక్, తిరుపతి నాయక్, కంది శంకరయ్య, మద్ది సత్తిరెడ్డి, పచ్చిమట్ల శ్రీనివాస్, ముడుపు అనంతరెడ్డి, తేజావత్ లాలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

## : జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

ఎన్నికలలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికలు -2023 సందర్భంగా నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయంలో ఈవిఎం, వివి ప్యాట్‌లపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఈవిఎంల ప్రదర్శన కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ మిషన్‌లు ఓట్లు వేయడానికి, ఓట్లు లెక్కించడానికి ఉపయోగిస్తారన్నాడు. ఈవిఎం రెండు యూనిట్లైన కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్లతో అనుసంధానం చేస్తారన్నారు. మిషన్‌లో పోటి చేసే అభ్యర్థుల పేర్లు, గుర్తుల పక్కన ఉన్న బటన్ నొక్కి ఓటు హక్కులను ఉపయోగించుకోవాలన్నారు.




సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటర్ ఓటర్ జాబితాలో ఓటర్‌గా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ మోతిలాల్, కార్యాలయ సూపరిండెంట్ కృష్ణ మూర్తి, ఎన్నికల డిటి విజయ్ ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు సమన్వయంతో పని చేయాలి

## : డిప్యూటి డిఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

సీజనల్ వ్యాధుల నియంత్రణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని డిప్యూటి డిఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డి సూచించారు. నల్లగొండలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ వ్యాధి పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకుని నివారణ చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలోని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో పాటు, ఐకేపి, అండన్‌వాడి టీచర్‌లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మున్సిపాలిటి పరిధిలో మెప్మా సిబ్బంది ఇంటింటికి వెళ్ళి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరు తమ గృహాల ముందు నీటి నిల్వలు లేకుండా, దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డై సందర్భంగా డ్రమ్ములు, నీటి



పాత్రలలో నీటికి తొలగించి శుభ్రపరుచుకోవాలని, డ్రై డేని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పాఠశాలలు, హాస్టల్ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉండే విధంగా ఎంఈవోలు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతిలలో డెంగ్యూ నివారణ బ్యానర్లు కట్టి విస్తృతంగా ప్రచారాలు చేయాలన్నారు. పిహెచ్‌సి పరిధిలో మెడికల్ ఆఫీసర్‌లు, సూపర్‌వైజర్‌లు, ల్యాబ్ టెక్నిషియన్స్, ఏఎన్ఎంలు, ఆశాలతో రాపిడ్ రెస్పాన్ టీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మలేరియా అధికారి దుర్గయ్య, మున్సిపల్ కమీషనర్‌లు, ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



# తుంగతుర్తి కోర్టును సందర్శించిన జిల్లా జడ్జి రాజగోపాల్

తుంగతుర్తి 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టును జిల్లా జడ్జి రాజగోపాల్ గురువారం సందర్శించారు. ఈ మేరకు కోర్టులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతన భవన నిర్మాణానికి మండల కేంద్రంలోని 365 జాతీయ రహదారిపై కేటాయించిన భూమిని జడ్జి రాచర్ల శాలినితో కలిసి పరిశీలించారు. నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదిక పంపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ హేమలత, న్యాయవాదులు తాళ్లపల్లి సత్యనారాయణ, జిల్లా కుమారస్వామి, నాగరాజు, అనిల్, వంశీ, కోర్టు సిబ్బంది అంజయ్య, పద్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలి : జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

18ఏళ్ళు నిండిన యువతి, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకునేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రోత్సహించాలని జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ తెలిపారు. నల్లగొండలోని కలెక్టరేట్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో ఓట్లు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి బూత్‌కు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలన్నారు. ఈ సమావేశంలో రిటైర్ట్ ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్, సూపరిండెంట్ కృష్ణమూర్తి, ఎన్నికల డిటి విజయ్, వివిధ పార్టీల ప్రతినిధులు బక్క పిచ్చయ్య, పోతెపాక లింగస్వామి, నర్సి రెడ్డి, వంటెపాక యాదగిరి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

# ఈనెల 22న టిడిపి పార్లమెంట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

## -హాజరు కానున్న పార్టీ ర్త్రాష అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, పొలిటి బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి

భువనగిరి ప్రభాతవార్త:



ఈనెల 22న తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం స్థానిక వైఎస్ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో జరగనున్నదని పార్లమెంట్ కమిటీ అధ్యక్షులు, సీనియర్ టిడిపి నాయకులు కుందారపు కృష్ణాచారి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పోలీస్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బక్కిని నరసింహులు, అరవిందు కుమార్ గౌడ్, జాతీయ ఉపాధ్యక్షులు కాశీనాధ్, జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సి రెడ్డి, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కిరి ఐలయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు ఆరిఫ్‌ఖాన్, జీవన్‌కుమార్ తదితరులు హాజరుకానున్నరని తెలిపారు. ఈ నేపధ్యంలో పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గ పార్టీ ఇన్చార్జిలు, కోఆర్డినేటర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మండల పట్టణ పార్టీల కార్యవర్గ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొని ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కృష్ణాచారి విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత సిఎం కెసిఆర్

## --రైతు వేదిక ఎదుట..రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం: ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్, జూలై 20 ప్రభాతవార్త

తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం అలగడప, కొత్తగూడెం రైతువేదికలో మూడు పంటలు బిఆర్ఎస్ విధానం అనే నినాదం పేరిట ఫ్లకార్డ్‌తో నిరసన తెలిపి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి అనంతరం రైతు సమావేశాన్ని నిర్వహించి తీర్మాణాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలోనే రైతుల ఆత్మహత్యలు చోటు చేసుకున్నాయన్నారు. అన్నదాతలకు అండగా నిలుస్తూ మూడు పంటలకు నీరు అందిస్తున్న కెసిఆర్ కావాలో..మూడు గంటల కరెంటు చాలు అన్న కాంగ్రెస్ కావాలో తెల్చుకునే సమయం ఆసన్నమైందన్నారు.రైతులకు 24గంటల కరెంట్ ఇస్తుండడాన్ని ఇష్టం లేని రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారాలు చేస్తూ రైతులు గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. పవర్ హాలిడేతో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిన పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు.



రైతులందరూ అప్రమత్తంగా ఉంటూ కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రైతులను అవమానించేలా మాట్లాడిన రేవంత్‌రెడ్డి రైతులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి,వైస్‌ఎంపిపి అమరావతి సైదులు, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, మాజీ ఎఎంసి చైర్మన్ చిట్టిబాబునాయక్, గడగోజు ఏడుకొండలు, ప్రసాద్, చిలుక విద్యాసాగర్, బిక్షనాయక్, పాపారావు, పులి జగదీష్, పూసపాటి రాజయ్య, జెట్టి లింగయ్య, శ్రీకాంత్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఉద్యమాలు

మిర్యాలగూడ క్రైం, జూలై 20 ప్రభాతవార్త

కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూరుస్తూ పేద ప్రజలపై భారాల మోపుతున్న బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఓడించడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి ఎన్.చంద్రన్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆ సంఘం ప్రతినిధుల బృందంతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 18,19 తేదీల్లో నల్లగొండ జిల్లాని నాగార్జునసాగర్‌లో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం కమిటి సమావేశాలు నిర్వహించామని, దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో వ్యవసాయ కార్మిక సంఘం చేస్తున్న ఉద్యమాలపై సుధీర్ఘంగా చర్చించామన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతాంగ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు భవిష్యత్ ఉద్యమాల కార్యావరణ రూపొందించినట్లు తెలిపారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆ



సంఘం జాతీయ సహాయ కార్యదర్శి నిర్మద సర్దాస్, ఉపాధ్యక్షులు కోమల కుమారి, కేంద్రకమిటి సభ్యులు దేవా దర్శనన్, రామకృష్ణ, హిమాన్నుదాస్, నారి ఐలయ్య, లలితాబాలన్, సుకుమార్,చక్రవర్తి, మింజనూరు, రామన్, ఎడి గుంజ అర్జున్, సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు బావండ్ల పాండు,అవుతా సైదులు, మహేష్, బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జోరు వానలో సైతం కొనసాగిస్తున్న సమ్మె

త్రిపురారం,20జూలై,ప్రభాతవార్త:



ఎండనక,వాననక తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు అలుపెరగని పోరాటం చేస్తు గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మెకు వరుణుడు తోడయ్యాడు. గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జెఏసి ఆధ్వర్యంలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు సమ్మె చేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులు గురువారం జోరువానలో సైతం తమ సమ్మెను కొనసాగించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు పోలె సాంబయ్య మాట్లాడుతూ గత 15రోజులుగా చేస్తున్న తమ సమ్మె పట్ల ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయం అన్నారు.సమ్మెను దశలవారిగా ఉధృతం చేస్తామన్నారు.కార్యక్రమంలో సంఘం మండల గౌరవాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, మండల అధ్యక్షులు దేవోజు సురేష్, శ్రీను,మేకల సైదులు,ముత్తమ్మ, పెంటయ్య, శ్రీనివాస్‌రెడ్డి,హుస్సేనమ్మ, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు. పంచాయితీ కార్మికుల సమ్మెతో పడకేసిన పారిశుధ్యం:గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మెతో గ్రామాలలో పారిశుధ్యం పడకేసింది. డ్రైనేజిలు కూడుకుపోయి వీధుల్లో చెత్త పేరుకుపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది.ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున డ్రైనేజిలలో మురుగునీరు పేరుకుపోయి చెత్త కుప్పలతో వీధులన్నీ నిండిపోయాయి.అంటువ్యాధులు ప్రబలే ప్రస్తుత తరుణంలో అపరిశుభ్రమైన పరిస్థితులు గ్రామాలలో నెలకొన్నాయి.గ్రామ పంచాయితీ పాలకులు వీటిని తొలగించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంపట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# బిఎల్‌వోలకు శిక్షణ

పెన్‌పహాడ్, జూలై 20 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అన్ని గ్రామాల్లోని బిఎల్‌వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ ఆమనగంటి శేషగిరిరావు మాట్లాడుతూ ఫోటో ఎలక్టోరల్ రోల్స్ రెండవ ఎస్ఎస్ఆర్ 2023పై బిఎల్‌వో అవగాహన కలిగి ఉండాలని, ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలో బిఎల్‌వోల పాత్ర, విధులు, బాధ్యతలు, కొత్త ఓటర్ నమోదు విషయంలో బిఎల్‌వో యాప్ తదితర విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. చనిపోయిన ఓటర్లను ఓటర్ జాబితా నుండి తప్పక తొలగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిటిలు పద్మ, లాలు, కంటలమయ్య, ఆర్ఐలు స్వప్న, మట్టయ్య, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

ఆలేరు, జూలై 20, ప్రభాతవార్త:

ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని గురువారం ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్‌పేట మాజీ సర్పంచ్ జంపాల దశరథ ఆధ్వర్యంలో హైదరాబాద్ మాజీ ఎమ్మెల్యే తన నివాసంలో గజమాలతో శాలువాతో సన్మానించి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం మాజీ సర్పంచ్ దశరథ ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, రానున్న ఎన్నికల్లో విజయం సాధించి మంత్రిగా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కందుల శంకర్, వట్టిపల్లి రాములు, రాయపురం శ్రీనివాస్, పర్షి నరేష్, కుల్ల శేఖర్, కడకంచి శ్రీనివాస్, ముద్దపాక విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసి బలోపేతానికి టి9 టిక్కెట్లు : డిఎం పాల్

మిర్యాలగూడ రూరల్, జూలై 20 ప్రభాతవార్త



టిఎస్ ఆర్టీసి బలోపేతానికి బస్సు ప్రయాణికులకు టీ9 టిక్కెట్లు ప్రవేశపెట్టినట్లు మిర్యాలగూడ ఆర్టీసి డిపో మేనేజర్ పాల్ అన్నారు. డిపో పరిధిలో అధిక టీ9 టిక్కెట్లు విక్రయించిన కండక్టర్ హైమాను గురువారం సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీ9 టికెట్ కొన్న ప్రయాణికులు ఉదయం 9 నుండి రాత్రి 9 వరకు రూ.100లకే 60 కిలోమీటర్లు దూరం అఫ్ అండ్ డౌన్ ప్రయాణం చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం శివశంకర్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

పెన్‌పహాడ్, జూలై 20 ప్రభాతవార్త



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి బాటసింగారం వద్ద డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించడానికి వస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి వెళ్తున్న బిజెపి కార్యకర్తలను గురువారం మండలంలో ముందస్తుగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని బిజెపి మండల నాయకులు రంగినేని విజయ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలో పోలీసులు బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయగా అరెస్టు అయిన అనంతరం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే బిజెపి పని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆదరణ కోల్పోయిందన్నారు. అరెస్టు అయిన వారిలో నాయకులు రాపర్తి వెంకన్న, ఆరె ప్రభాకర్, ఒగ్గు వెంకన్న, మున్నా జానయ్య, చామకూరి వెంకటేష్, ఒగ్గు రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిపి యోగక్షేమాలు తెలుసుకున్న మంత్రి

పెన్‌పహాడ్, జూలై 20 ప్రభాతవార్త



మండల పరిషత్ అధ్యక్షులు నెమ్మాది భిక్షం గత నెలలో ఎడమ కాలు కొంకి నరానికి శస్త్ర చికిత్స నిర్వహించగా ఆయన ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నాడు. కాగా గురువారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ఎంపిపి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వర్లు, సూర్యాపేట జడ్పీటీసీ జీడి భిక్షం, పిఎసిఎస్ చైర్మన్లు నాతాల జానకిరామ్‌రెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, సర్పంచ్‌లు చెన్ను శ్రీనివాసరెడ్డి, నెమ్మాది నరేష్, నాయకులు నెమ్మాది కృష్ణ, గంగారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల పట్ల చిత్తశుద్ది లేదని ప్రభుత్వం

పెన్‌పహాడ్, జూలై 20 (ప్రభాతవార్త)

గ్రామపంచాయితీ కార్మికుల సమస్యల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ది లేదని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట గత 15 రోజులుగా జరుగుతున్న గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె సందర్భంగా వర్షంలో నిరసన వ్యక్తం చేస్తూ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని మంత్రి, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇస్తున్న నాయకులు, కార్మికులను అరెస్టు చేయడం భాదాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయితీ కార్మికుల వల్ల అవార్డులు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. 15 రోజుల నుండి వారి సమస్యల పరిష్కారం కోసం కుటుంబాలను పస్తులు ఉంచుతూ అరకొర జీతాలతో కుటుంబ పోషణ చేయలేక అనేక సంవత్సరాలుగా వెట్టిచాకిరీ చేస్తున్న ప్రభుత్వం కనికరించడం లేదని గ్రామపంచాయితీలో మురికి పనులతో అనేక మంది కార్మికుల అనారోగ్యాల పాలై ప్రాణాలర్పించిన సందర్భాలు ఉన్నాయని, గ్రామాలను పరిశుభ్రం చేస్తున్న కార్మికులు, ఉద్యోగుల పట్ల మొండి వైఖరి సరైంది



కాదన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించి వారిని పర్మినెంట్ చేయాలని లేని పక్షంలో సమ్మెను ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, మండల అధ్యక్ష, కార్యదర్శులు రణపంగ వెంకన్న, నకిరేకంటి నరసయ్య, ఏడుకొండలు, రవి, ఒగ్గు మట్టయ్య, ఎల్లమ్మ, ముత్తమ్మ, సైదులు, నాగరాజు, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బజారయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి జగదీష్‌రెడ్డి

పెన్‌పహాడ్, జూలై 20 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని దూపహాడ్ గ్రామానికి చెందిన దొంగరి బజారయ్య(భిక్షమయ్య) గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా గురువారం ఆయన చిత్రపటానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బజారయ్య మృతి కుటుంబానికి, పార్టీకి తీరని లోటన్నారు. ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సంతాపం తెలిపిన వారిలో సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ చైర్మన్లు నాతాల జానకిరామ్‌రెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, దారావత్ భిక్షం నాయక్, దీరావత్



రేషల్ నాగేందర్, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల సోమయ్య, జిల్లా నాయకులు గార్లపాటి స్వర్ణ, గ్రామశాఖ అధ్యక్షులు జడ వీరయ్య, నాయకులు యరకల సైదయ్య, ఆర్ది శ్రీనివాస్, దొంగరి నాగయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మోతె, జూలై 20 (ప్రభాతవార్త)

రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్ అన్నారు. గురువారం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు సూచన మేరకు మండల పరిధిలోని సర్వారం గ్రామంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పల్స మల్సూరు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్. లింగారెడ్డి, సొసైటీ చైర్మన్ ముప్పాని శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ మిక్కిలినేని ఇందిర పురుషోత్తమరావు, ఎంపిటిసి మేకల



ఉపేంద్ర శ్రీనివాస్, ఉపసర్పంచ్ సైదమ్మ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గురుకృష్ణ, మిక్కిలినేని సతీష్, కండక్టర్ వెంకన్న, వడ్డే వీరయ్య, ఉపేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సూర్యాపేట రూరల్, జూలై 20 (ప్రభాతవార్త)

గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతేనే తప్ప బయటకు రావద్దని ఎంపిపి బీరవోలు రవీందర్‌రెడ్డి సూచించారు. ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో పాటు మరింతగా వర్షాలు పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు పేర్కొంటున్న నేపధ్యంలో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలన్నారు. రైతులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ వైర్లు ముట్టుకోవద్దని, పిల్లలు వర్షంలో ఆడేందుకు బయటకు వెళ్తుంటారని, తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు. చేపల వేటకు వెళ్లే వారు జాగ్రత్తగా ఉండాలన్నారు. వాహనదారులు పరిమిత వేగం పాటిస్తూ ప్రయాణించాలని తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలన్నారు. ఉరుములు, మెరుపులు వచ్చే క్రమంలో చెట్ల కింద ఉండవద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.



# రక్షణ వలయాలు లేని విద్యుత్ నియంత్రికలు

సూర్యాపేట రూరల్, జూలై 20 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని పలు గ్రామాల్లో రక్షణ వలయాలు లేని విద్యుత్ నియంత్రికలు దర్శనమిస్తున్నాయి. నిత్యం వాహనాల రాకపోకలు, వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు వెళ్లే మార్గాల్లో ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ వలయాలు కరువయ్యాయి. వర్షాకాలం కావడంతో పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత ట్రాన్స్‌కో అధికారులు వెంటనే స్పందించి రక్షణ వలయాలు లేని విద్యుత్ నియంత్రికలను గుర్తించి వాటికి రక్షణ వలయాలు ఏర్పాటు చేసి ప్రమాదాలు సంభవించకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని ఆందోళన చెందుతున్నారు.





సూర్యాపేట వార్త

# బీజేపీ కార్యకర్తలను బేషరత్‌గా విడుదల చేయాలి: హరిశంకర్‌గౌడ్

ఆలేరు, జూలై 20, (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డి రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బాటసింగారం వద్ద డబుల్‌బెడ్ రూమ్‌లు సంబంధించిన పరిశీలనకు వెళ్తున్న సందర్భంగా బీజేపీ నాయకులను ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేసినా పార్టీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు బేషరతుగా విడుదల చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాగాని హరిశంకర్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఓ ప్రకటన ఈ సందర్భంగా తెలుపుతూ అదే విధంగా పోలీసులు ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు పనిచేయాలి తప్ప, పేద ప్రజల డబుల్‌బెడ్‌రూమ్ ల కోసం పోరాడుతున్న పార్టీ నాయకులను అరెస్ట్ చేసి, ప్రభుత్వం మెప్పు పొందడం కోసం పోలీసులు ఆరాటపడుతున్నారు అని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, నిరంతరం సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న బీజేపీ పార్టీని కట్టడి చేయడం సరికాదన్నారు.

## అర్హులైన వృత్తిదారులందరికీ లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలి: డివైఎఫ్ఐ

ఆలేరు, జూలై 20, (ప్రభాతవార్త):




అర్హులైన వృత్తిదారులందరికీ లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిజేయాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెన్న రాజేష్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆలేరు తాసిల్దార్ కార్యాలయంలో డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ ఇద్రిస్ అలీకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వం గత నెలలో బీసీలు వృత్తిదారులకు కుటుంబాలకు లక్ష రూపాయల ఆర్థిక చేస్తామని హామీ దరఖాస్తులు ఆహ్వానించిందని ఈ సందర్భంగా బీసీ కులాలలోని అనేకమంది పేదలు వృత్తిదారుల యూనిట్ల కోసం పనిముట్ల కోసం నిరుద్యోగ యువత కూడా పోటీపడి దరఖాస్తులు చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్ నాయకులు వడ్డేమాన్ విప్లవ్ కుమార్, మొరుగాడి మౌర్య, గాడిపెల్లి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

పోటో: ఏఎల్ఆర్ 4

## విద్యుత్ ఘతానికి గుర్రై గేదెల మృతి

ఆలేరు, జూలై 20, (ప్రభాతవార్త):



ఆలేరు మండల కేంద్రంలోని కొల్లూరు గ్రామంలో గత మూడు రోజులుగా ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గురువారం రోజున రైతు గాజుల అంజయ్యకు చెందిన రెండు పాడి గేదెలు విద్యుత్ స్తంభానికి తగిలి షాక్ గుర్రై మృతి చెందినట్లు గ్రామ సర్పంచ్ కోటగిరి జయమ్మ తెలిపారు.

# వర్షంలో సైతం లెక్క చేయకుండా సమ్మెను కొనసాగిస్తున్న కార్మికులు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*
తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు గురువారం వర్షంలో సైతం సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసింహ మాట్లాడుతూ.. గత 12 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తమ సమస్యలను నెరవేర్చేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని అన్నారు. వర్షంలో సైతం లెక్కచేయకుండా సమ్మెను చేస్తున్న ప్రభుత్వానికి కొంచమైన కనికరం లేకుండా పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎరకల స్వామి, ప్రధాన కార్యదర్శి కసరబోయిన శ్రీశైలం యాదవ్, కోశాధికారి తూటి



కృష్ణ, ప్రచార కార్యదర్శి ఋషి శేఖర్, దానావత్ మల్లేష్, ముఖ్య బాలాజీ రాజు, కార్యవర్గ సభ్యులు పలుగుల్ల ప్రశాంతి, భువనేశ్వరి, ప్రభాకర్ పోచమ్మ, భాగ్యమ్మ, యాదమ్మ, వరమ్మ, ఆంజనేయులు, కృష్ణయ్య, ఆశీర్వాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన

*మోటకొండూరు, ప్రభాతవార్త :*
మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె గురువారానికి 15 రోజులకు చేరుకుంది. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ మండల చైర్మన్ కొల్లూరు ఆంజనేయులు మండల కన్వీనర్ గోసంగి పరమేష్ మాట్లాడుతూ .. రాష్ట్రవ్యాప్తంగా 12,796 గ్రామపంచాయతీలలో 56వేల పైచిలుకు సిబ్బంది పనిచేస్తున్నారని, వివిధ కేటగిరిలో పనిచేస్తున్నారని, వీరంతా ఎస్సీ, ఎస్టీ, బీసీ, బలహీన వర్గాలకు చెందిన పేదలేనని, గ్రామాలను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారని అన్నారు. అనేకసార్లు ప్రభుత్వానికి తమ సమస్యలు మొరపెట్టుకున్నప్పటికి అవి పరిష్కారం కాకపోవడంతో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చి సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను



ప్రభుత్వం పరిష్కరించి తమకు న్యాయం చేయాలని సూచించారు. ఎంతో ఆశతో చాలా కాలంగా ఎదురుచూస్తున్నారని చట్టబద్ధంగా జరుగుతున్న ఈ సమ్మెను ప్రజాస్వామ్య బద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని సమ్మెను విచ్చిన్నం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని పోటీ కార్మికులతో పనులు చేయించే ప్రయత్నం చేస్తున్నారని కార్మికులు కూడా అదే స్థాయిలో ప్రతిఘటిస్తున్నారని, దీంతో గ్రామీణ పేద, కూలీల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయని ఈ వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోగారం వీరస్వామి, కేసగళ్ళ రవి, భువనగిరి వెంకటేష్, మారబోయిన అశోక్, ఆడెపు ఇస్తారి, వంగపల్లి బాబు, గంధమల్ల మదర్, కరుపాకర్ అరుణ్, రాధ, యాదమ్మ, చంద్రమ్మ, మల్లమ్మ, పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*
అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్లు బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ అన్నారు. గురువారం మండల బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేయడం పట్ల ఆయన మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బాట సింగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్స్ సందర్శనకు వెళ్తుంటే బీజేపీ మండల నాయకులని అరెస్టు చేయడం సిగ్గు చేటని అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం రూ.17వేలకోట్లను ప్రధానమంత్రి అవాజ్ యోజన కింద తెలంగాణ ప్రభుత్వానికి ఇండ్లు లేని నిరుపేదలకు నిధులు ఇచ్చామని, ఆ పైసలతోనే తెలంగాణ రాష్ట్రం అక్కడక్కడ ఇండ్లు నిర్మించారని, వాటి



సందర్శనకు వెళ్తుంటే అరెస్ట్ చేయడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, ఆకుల సైదులు, మండల ప్రధాన కార్యదర్శులు మేకల శ్రీనివాస్, పెండెం నర్సింహులు, బీజేవైఎం ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ భూనోత్ నరేందర్‌నాయక్, గుండబోయిన మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# మల్లికార్జున స్వామి దేవాలయ పునఃరుద్ధరణకు ఆర్థిక చేయూతనందించిన కుంభం

*వలిగొండ, ప్రభాతవార్త :*
మండలంలోని ఆరూరు గ్రామంలో గల మల్లికార్జున స్వామి దేవాలయాల పునరుద్ధరణకు దేవాలయ కమిటీ సభ్యులు డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని చేయూత అడగగా ఆయన సానుకూలంగా స్పందించి రూ.2లక్షలను సమకూర్చారు. ఈ నగదును గురువారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్యయాదవ స్టులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నిరుపేదలకు ఆర్థిక చేయూతనందిస్తూ పేదల పక్షాన నిలిచే ఏకైక నాయకుడు అని అన్నారు. రానున్న ఎన్నికల్లో కుంభం గెలిపించి పంపాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పసల జ్యోతి, విజయానంద్, మాజీ సర్పంచ్ ఎన్నికల దానయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మద్రి నాగార్జున, ఎలిమినేటి సంతోష్, జక్కుల లక్ష్మయ్య, మీసాల మచ్చగిరి, బాల నరసింహ్, కసరబోయిన లింగయ్యయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెతో

# పేరుకుపోయిన చెత్త

*తుర్కపల్లి ప్రభాతవార్త:*
గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెతో తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు, అన్ని గ్రామాల్లో చెత్త పేరుకుపోయింది. గత 12 రోజులుగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సమ్మె కారణంగా గ్రామాల్లో చెత్త చెదారం పేరుకుపోవడం, అదేవిధంగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకొని పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విధంగా కొనసాగితే నాలుగు నుండి ఐదు రోజుల వరకు దుర్గంధ వాసనతో ప్రజలు ఆరోగ్యాలు చెడిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రాజాపేటలో బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

*రాజాపేట ప్రభాతవార్త:*
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇళ్లను అర్హులందరికీ ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ పోరుబాట దీక్షకు వెళ్తుండగా గురువారం ఉదయం రాజాపేట మండల బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అక్రమంగా అరెస్టు చేస్తున్నటువంటి పోలీసులు నియంతృత్వ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త ప్రజలను చైతన్యం చేసి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా పనిచేయాల్సిన అవసరం ఉందని మండల శాఖ అధ్యక్షులు బాల్‌రెడ్డి అన్నారు. అక్రమ అరెస్టులో జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూర్ అశోక్ గౌడ్, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, నెమిల సర్పంచ్ భర్త రమేష్, కుమ్మరి లక్ష్మణ్, కోయ మధు, గణేష్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



*వలిగొండ, ప్రభాతవార్త :*
మండలంలోని నాగారం గ్రామానికి చెందిన గోళ్ళ యాదయ్య అనారోగానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.36వేల చెక్కును, దుంపల పాపులయ్య అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.9,500ల విలువ గల చెక్కులను గురువారం బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బర్ల నాగార్జున లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఎల్లంకి స్వామి, ఎండీ సలీం, వంగాల శ్రీనివాస్, మైసొల్ల సత్యం, పాల్వేర్ల మహేష్, తాళ్ళ మహేష్, బర్ల కృష్ణ, కట్ట దానయ్య, వంగాల మైపాల్, గోళ్ళ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తల ముందస్తు అరెస్టు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*
బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి నేతృత్వంలో బాటసింగారం డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పరిశీలన కోసం వస్తున్న సందర్భంగా బిజెపి మండల ఇంచార్జ్ రచ్చ శ్రీనివాస్, బిజెపి కార్యకర్తలను గురువారం ఉదయం 5 గంటలకు యాదగిరిగుట్ట పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్ మాట్లాడుతూ .. నిజాం పాలన తలపించేలా ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని, పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి ఏండ్లు గడుస్తున్నా ఇంతవరకు ఎటువంటి పురోగతి లేకుండా ప్రజలను మధ్యపెడుతూ కాలం వెల్లదీస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు అయిన వారిలో ప్రధాన కార్యదర్శులు బిలెదే అవోక్, రాయగిరిరాజులు ఉన్నారు.

## యాదాద్రీశుని సేవలో సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్‌కుమార్

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ గురువారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం శాలువాతో సత్కరించి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. అదేవిధంగా అరుణ్‌కుమార్‌జైన్ కుటుంబసభ్యులు శ్రీస్వామి వారి సుదర్శన నరసింహ హోమంలో పాల్గొన్నారు. ఆయన వెంకట డివిజనల్ మేనేజర్ ఏ.కే.గుప్త, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్‌జైన్ మాట్లాడుతూ .. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి భక్తుల విజ్ఞప్తి మేరకు ప్రతి రైలు యాదాద్రి రైల్వేస్టేషన్ నందు ఆగే విధంగా తగు చర్యలు చేపడతామని తెలియజేశారు.

## మండల వ్యాప్తంగా భారీ వర్షం

*మోటకొండూర్ ప్రభాతవార్త:*
మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి చెరువులులోకి, కుంటలలోకి భారీ వరద నీరు ప్రవహిస్తున్నాయి. మండలంలోని వివిధ గ్రామాలలో అక్కడక్కడ రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఈ వర్షానికి మండలంలోని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

# నేరేడుచర్లలో బిజెపి నేతల అరెస్ట్

*నేరేడుచర్లటౌన్ జూలై 20 ప్రభాతవార్త*

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డబుల్ బెడ్‌రూం గృహాల పరిశీలన సందర్భంగా నేరేడుచర్లలో పోలీసులు గురువారం బిజెపి నేతలను అరెస్ట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్‌రూంలను అర్హులైన పేద ప్రజలకు ఇవ్వకుండానిర్మాణాలు పూర్తయి నెలలు గడుస్తున్నా పేద ప్రజలకు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై తెలంగాణలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల గురించి బిజెపి పోరుబాటలో భాగంగా తెలంగాణవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూం గృహాలను క్షేత్రస్థాయి పరిశీలన కోసం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అబ్దుల్లాపూర్‌మెట్, బాట సింగారం ప్రాంతంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను పరిశీలించేందుకు వెళుతుండగా కార్య క్రమానికి వెళ్లకుండా నేరేడుచర్ల మండల అధ్యక్షులు పార్తనబోయిన విజయ్‌కుమార్, బిజెపి నాయకులు తాళ్లూరి



రమేష్‌నాయుడు, పట్టణ ఉపాధ్యక్షులు ఉరిమిళ్ల రామ్మూర్తి, కిసాన్ మోరా ్చ అధ ్యక్షులు తాళ్ల నరేందర్‌రెడ్డి, కార్యదరి ్శరాజేష్‌రెడ్డి, బిజెవైయం అధ్యక్షులు కాల్వ సైదులు, నేరేడుచర్ల ఇంఛార్జ్ ఎస్ఐ శివకుమార్ అరెస్ట్ చేశారు.

# మండల పరిషత్ కార్యాలయ ఆవరణ బురదమయం

*నేరేడుచర్లటౌన్ జూలై 20 ప్రభాతవార్త*

చిన్న వర్షం కురిసినా నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణబురదమయంతో నిండి ఉంటుంది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆవరణ బురద నీటితో నిండి ఉంది. వివిధ పనులపై కార్యాలయానికి ప్రతినిత్యం వస్తున్న ప్రభుత్వ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, బురదనీరు నిల్వ ఉండటం వలన ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేగాకుండా తహసిల్దార్ కార్యాలయం, మండలపరిషత్ కారా ్యలయాలకు వచ్చే ప్రజలు ఇక ్కట్లకు గురవుతున్నారు. బురదనీరు నిల ్వ ఉండటం వలన కారా ్యలయాలకు



నడిచి వచ్చే వారిపై ద్విచక్ర వాహనాలపై బురదనీరు పడుతోంది. బురద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# జూనియర్ కళాశాలలో గెస్ట్ అధ్యాపకులను విధుల్లోకి తీసుకోవాలి

*నేరేడుచర్లటౌన్ జూలై 20 ప్రభాతవార్త*

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గెస్ట్ అధా ్యపకులుగా పని చేస్తున ్న వారిని తక్షణమేరాష్ట్ర ప్రభుత్వం విధుల్లోకి తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను రాష్ట్ర ప్రభుతా ్వన్నిడిమాండ్ చేశారు. గురువారం నేరేడుచర్లలో నిర్వహించిన ఏఐవైఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూనియర్ కళాశాలల్లో గెస్ట్ అధా ్యపకులుగా పని చేస్తున్న వేలాది మంది లెక్చరర్లను తొలగిస్తూ వారి స్థానంలో కొత్తగానోటిఫికేషన్లు జారీ చేస్తున్నటు ్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, ఈ నిర్ణయాన్ని సత్వరమే ప్రభుత్వం వెనక్కి తీసుకోని అధా ్యపకుల సేవలను కొనసాగించాలని కోరారు. గెస్ట్ అధా ్యపకులుగా 2015నుంచి అతి తక్కువ వేతనంతో పని చేశారని, ఎన్నో ఆశలతో బోధన వృత్తిని కొనసాగిస్తున్న వారిని రాష్ట్ర ప్రభుత్వం మరల మెరిట్ నోటిఫికేషన్



ద్వారా అదా ్యపకులను భర్తీ చేస్తామనడం అనా ్యయమన్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు రేఖ, ఉపేందర్, షేక్ మదార్, సీరం నాగరాజు, రాహుల్ తదితరులు పాలొ ్గన్నారు.

# గ్రామపంచాయితీ సిబ్బందికు న్యాయం చేయాలి

*మేళ్లచెరువు జూలై 20 ప్రభాతవార్త*

స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామపంచాయితీ సిబ్బంది పారిశుద్ధ్య కారి ్మకుల సమ్మె ్మ నిరసనల కార ్య క్రమాలు 15వరోజు కొనసాగాయి. ఈ సందర్భంగా సమ్మె శిబిరంలో సంఘ అధ్యక్షులు అన్నెపంగు వెంక టేశ్వర్లు మాట్లాడుతూ గ్రామపంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు, వివిధ స్థాయిల్లో ఉన్న సిబ ్బంది సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని, అందరినీ రెగ్యులర్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వే తనం రూ.25వేలు ఇవ్వాలని, అర్హులకు సహాయ కార్యదర్శులుగా నియామకం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాంశెట్టి శ్రీనివాసరావు అందరికీ భోజ న సౌకర్యం కల్పించారు. ఈ సమ్మె శిబిరంలో పసుపులేటి మల్లికార్జునరావు, జనిగె వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, కోడె సత్యం, చినపంగు కోటయ ్య, సాదా వెంకన్న, కేతవరపు సైదులు, చలమంచి వెంకటేశ్వర్లు, భూ క్యా సైదా, నాగిరెడ్డి, మోషయ్య, వీరయ్య, కాశయ ్య, ఉపేందర్, నాగరాజు, సైదాచారి, కిరణ్, నవీన్, కుమారి, అప ్పమ్మ, అనిత, జో ్యతి, భూలక్ష్మి, మరియమ ్మ, రాణితోపాటు అన్ని గ్రామపంచాయితీల పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

*నాగారం 20 ప్రభాతవార్త*

కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన గైగుళ్ల నర్సయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మృతుడు బిఆర్ఎస్ పార్టీ క్రియశీల సభ్యత్వం కలిగి ఉండడంతో అతడికి పార్టీ నుంచి మంజూరైన రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును గురువారం తిరుమలగిరిలోని తన నివాసంలో బాధిత కుటుంబానికి అందజేసి మాట్లాడారు. బాధిత కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఎంపిపి కూరం మణి వెంకన్న, రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ అంబయ్యగౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, బాలమల్లు, అశోక్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి జూలై 20 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయ ణచార్యులు, లక్ష్మీనర్సింహామూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మనిషి ఉన్నంతకాలం కమ్యూనిజం బతికే ఉంటుంది

*మఠంపల్లి జూలై 20 ప్రభాతవార్త*

కమ్యూనిస్టులకు మరణం లేదు, చనిపోయినా జీవించే ఉంటారు, ఎర్రజెండాను నమ్ముకున్న కమ్యూనిజం మనిషి ఉన్నంత కాలం కమ్యూనిజం బతికే ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు అన్నారు. మఠంపల్లి ప్రధాన రహదిరిపై దివంగత కెవి.రాజు స్మారక స్థూపాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దేశచరిత్రలో తెలంగాణ సాయుధపోరాటం సాగించి హైద్రాబాద్ సంస్థానాన్ని భారతదశంలో విలీనమయ్యేలా ఉద్యమించిన చరిత్ర కమ్యూనిస్టులదే అన్నారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పేదల కోసం పోరాడి ఉమ్మడి నల్లగొండను ఎర్రకొండగా మార్చిన చరిత్ర ఎరజెండానుండే పుట్టిందన్నారు. తెలంగాణసాయుధ రైతాంగ పోరాటంలో ఉద్యమించిన రావి నారాయణరెడ్డి, బిఎన్.రెడ్డి, చాకలి అయిలమ ్మతోపాటు నాలుగున్నరవేల మంది ప్రాణత్యాగం ఫలితమే తెలంగాణ సాయుధ పోరాటమన్నారు. కమ్యూనిస్టులు పాత రోజులల్లో ఉన్నారు. ఇప్పుడు లేరనేవారికి 26ఏళ్ల తర్వాత కెవి.రాజు వంటి నేతలను స్మరించుకోవడం కమ్యూనిజం గొప్పతనమని, మనం మన పిల్లలు భావితరాలకు ఎర్రజెండా ఎపుడు అండగా ఉంటుందన్నారు. పొత్తులు, ఎత్తులు, ఎన్నికలలో భాగస్వామ్యంలో కమ్యూనిస్టుల సహకారం లేకుంటే పార్టీలకు మనుగడ లేదంటూ మత, కుల తత్వ బిజపిని మునుగోడులో ఓడించి బిఆర్ఎస్‌కు అదికారంతెచ్చిన ఘనత కమ్యూనిస్టులదే అన్నారు. ప్రపంచంలో అమెరి కా, రష్యా, చైనా లాంటి దేశాలలో దాదాపు 300 కోట్లమంది కమ్యూనిస్టులు ఉన్నారన్నారు. ఎన్నికలలో ధనప్రభా వంతో పార్టీలు గద్దెనెక్కుతున్నాయని, కమ్యూనిస్టులకు అధికారం అందేరోజులు రానున్నాయని, ప్రజలు చైతన్యవ ంతులై ఎలాంటి డబ్బులేకుండా ఢిల్లీలో ఆప్‌ను గెలిపించినట్లుగా ఇక్కడ కమ్యూనిస్టును అధికారంలోకి తీసుకు వచ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. పేదల హక్కుల కోసం బానిస సంకెళ్లు నుంచి విముక్తులను చేయడం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన కెవి.రాజును నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ముందుగా సిపిఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకటరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించగా అనంతరం జరిగిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు గన్నా చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా కార ్యవర్గసభ ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు, కంబాల శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి అమరవరపు పున ్నయ్య, మహిళ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, యల్లావులు రాములు, ఐలాపురం లక్ష్మి, చిలకరాజు శ్రీను, పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులు హేయమైన చర్య



**తుంగతుర్తి 20 ప్రభాతవార్త**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు చేపట్టిన ఛలో బాట సింగారం కార్యక్రమానికి వెళ్తున్న బిజెపి పార్టీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా విమర్శించారు. గురువారం మండల కేంద్రం నుండి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు పిలుపు మేరకు ఛలో బాటసింగారం కార్యక్రమానికి వెళ్తున్న బిజెపి కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి బాట సింగారంలో ఉనంన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలనకు వెళ్తే రాష్ట్ర ప్రభుత్వ డొల్లతనం బయటపడుతుందని ఉద్దేశంతోనే ముందస్తుగా బిజెపి పార్టీ కార్యకర్తలను అరెస్టు చేసిందని ఆరోపించారు. ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇస్తామని చెప్పి ఇంత వరకు అక్కడక్కడ అరకొర ఇల్లు నిర్మించి అవి కూడా పేదలకు పంపిణీ చేయడం లేదని విమర్శించారు. తుంగతుర్తి మండల కేంద్రంలో నిర్మించిన ఇండ్లను అర్హులైన వారికి ఇవ్వడం లేదని అవి కాస్త శిథిలావస్థ దశకు చేరుకుంటున్నాయని అన్నారు. కాని తుంగతుర్తి మండలంలో మాత్రం డబుల్ బెడ్ రూమ్, దళిత బంధు పథకంలను అడ్డుపెట్టుకోని పార్టీలో చేర్పించే కార్యక్రమం చేపడుతున్నారని అన్నారు. అర్హత కలిగిన ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ఆగడాలను త్వరలో ప్రజలు బుద్ధి చెప్పి నయా నిజాం కెసిఆర్ కుటుంబాన్ని చంచలగూడ జైలుకు పంపించే రోజులు దగ్గరగా ఉన్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వస్తుందని ప్రతి ఒక్క అర్హత కలిగిన పేద వారికి ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# శాలిగౌరారం లయన్స్‌క్లబ్‌కు అవార్డుల పంట




**శాలిగౌరారం 20 ప్రభాతవార్త**

లయన్స్ క్లబ్ ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే ప్రజలకు ఉపయోగపడే పలు సమాజ, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను చేపట్టి జిల్లాస్థాయిలోనే గుర్తింపు పొందిన శాలిగౌరారం లయన్స్ క్లబ్‌కు పలు అవార్డులు లభించాయి. నల్గొండలో జరిగిన ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఇన్స్‌ఫైర్ అవార్డుల కార్యక్రమంలో క్లబ్ జిల్లా గవర్నర్, రాష్ట్ర మల్టీపుల్ చైర్మెన్ తీగల మోహన్‌రావు చేతుల మీదుగా క్లబ్ అధ్యక్షులు బుడిగె శ్రీనివాసులుకు ప్రధానం చేశారు. క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ, డెడ్ బాడీ ఫ్రిజర్, సిమెంట్ బెంచీల ఏర్పాటుతో పాటు టిబి వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్స్, విద్యార్థులకు క్రీడా సామాగ్రి, ఫస్ట్ ఎయిడ్ కిట్స్, వీధి వ్యాపారులకు గొడుగులు, అన్ని గ్రామాల్లో ఉచిత షుగర్, బి.పి పరీక్షలు, కంటి వైద్య శిబిరాలు, విద్యార్థులకు పరీక్షల కిట్స్, పదవ తరగతి విద్యార్థులకు మజ్జిగ పంపిణీ, వృద్ధులకు మహిళలకు చీరలు, దుప్పట్ల పంపిణీ, విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతుల పంపిణీ, అనాథలను గుర్తించి వారికి అన్నదానంచ వస్త్ర దానం చేయడం క్యాన్సర్ అవగాహన సదస్సు, అన్ని వ్యాధులకు సంబంధించిన ఆరోగ్య శిబిరాలు, మొక్కలు నాటడం, ఇంకా అనేక సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. రూరల్ విభాగంలో జిల్లా ఉత్తమ క్లబ్ అవార్డు, మెంబర్‌షిప్, గ్రోథింగ్‌లో బెస్ట్ అవార్డు, ఉత్తమ జిల్లా క్లబ్ అధ్యక్షులు బుడిగె శ్రీనివాసులు, ఉత్తమ కార్యదర్శి దునక వెంకన్నకు అవార్డులు లభించాయి. గ్లోబల్ యాక్షన్ టీమ్ ఆధ్వర్యంలో అవార్డులతో పాటు ప్రశంస పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత జిల్లా గవర్నర్ శివప్రసాద్, ఫస్ట్ వైస్ గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డి, సెకండ్ వైస్ గవర్నర్ నంబూరి మధు, మాజీ గవర్నర్లు అమృతవల్లి, కోటేశ్వర్‌రావు, మోహన్‌రెడ్డి, బండ సాగర్‌రెడ్డి, దుబ్బాక వెంకటరెడ్డి, శివశంకర్, సింహాద్రి, రీజన్ చైర్మెన్ దాచేపల్లి ప్రకాష్, జోన్ చైర్మెన్ శంబులింగారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, వెంకటచారి పాల్గొన్నారు.

# సమ్మెలో పంచాయితీ కార్మికులు

**త్రిపురారం,20జులై,ప్రభాతవార్త:**



పంచాయితీ కార్మికుల సమ్మెవల్ల ఎలాంటి పారిశుధ్య సమస్యలు రాకుండా చేపట్టిన ప్రత్యామ్నాయ చర్యలలో భాగంగా గ్రామాలలో దినసరి వేతనంతో పనిచేసే కూలీలను నియమించారు. మండలంలోని 32 గ్రామ పంచాయితీలలో సుమారు117 మంది మల్టీ పర్పస్ వర్కర్లు గత 15రోజులుగా సమ్మె చేస్తుండటంతో గ్రామాలలో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాలలో చెత్త, వ్యర్థ్యాలు పేరుకుపోకుండా దినసరి వేతనంతో పనిచేసేందుకు పంచాయితీలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకున్నాయి. అందులోభాగంగానే గురువారం మండల కేంద్రంలోని ప్రధాన వీధులు, ఆవాస ప్రాంతాలలో పేరుకుపోయిన చెత్తను గ్రామపంచాయితీ ట్రాక్టర్‌ను సర్పంచ్‌అనుముల శ్రీనివాస్‌రెడ్డి నడుపుతుండగా, పంచాయితీ కార్యదర్శి రాచూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలోని తాత్కాలిక సిబ్బంది చెత్తను తరలించి, బ్లీచింగ్ చల్లారు. అదేవిదంగా డ్రైనేజిలు శుభ్రపరచడంతో పాటు కంపచెట్లను తొలగించి ,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా ప్రచారం నిర్వహించారు. ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయంగా పనిచేస్తున్న కార్మికుల విధులకు ఆటంకం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవన్న ఆదేశాలతో గ్రామంలో పారిశుధ్య పనులు చేపడుతున్నట్లు మండల పంచాయితీ అధికారి దూపాటి భిక్షం రాజు తెలిపారు.

# హైవేపై ఘోరప్రమాదం...కంటెయినర్ లారీని ఢీకొట్టిన డీసీఎం వాహనం

**చిట్యాలరూరల్, జూలై 20, ప్రభాతవార్త**

రోడ్డుపక్కన నిలిపిఉన్న కంటెయినర్ లారీని వెనుక నుండి వచ్చిన డీసీఎం వాహనం ఢీకొట్టడంతో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ శివారులోని బతుకమ్మ కుంట ఎదురుగా జాతీయ రహదారి 65పై గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ వైపు నుండి హైదరాబాద్ వైపు వెళుతున్న కంటెయినర్ లారీ మండలంలోని గుండ్రాంపల్లి గ్రామశివారులో బతుకమ్మ ^ంట వద్దకు రాగానే మరమ్మతులకు గురికావడంతో రోడ్డు పక్కన నిలిపారు. అదే వైపు నుండి అతివేగంగా వెళ్తున్న డీసీఎం డ్రైవర్ రోడ్డు పక్కన నిలిపి ఉన్న కంటెయినర్ వాహనాన్ని గమనించకపోవడంతో వెనుకనుండి ఢీకొట్టాడు. దీంతో హైదరాబాద్‌కు చెందిన డీసీఎం డ్రైవర్ ముజాఫర్‌ఖాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సమాచారం తెలుసుకున్న జిఎంఆర్ పెట్రోలింగ్ సిబ్బంది, నార్కట్ పల్లి సీఐ మహేష్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. డీసీఎంలో ఇరుక్కుపోయిన డ్రైవర్ ముజాఫర్‌ఖాన్‌ను స్థానికుల సహాయంతో బయటకు తీసి చికిత్సనిమిత్తం చౌటుప్పల్‌లోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీంతో జాతీయ రహదారిపై సుమారు మూడు కిలోమీటర్ల మేర వాహనాలకు రోడ్డుకు ఇరువైపులా నిలిచిపోయాయి. వెంటనే జిఎంఆర్ సిబ్బంది, పోలీసులు ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు.

## తుంగతుర్తి వార్త



# పోలీసుల అక్రమ అరెస్టులు నశించాలి

**శాలిగౌరారం 20 ప్రభాతవార్త**



పోలీసుల అక్రమ అరెస్టులు నశించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జమ్ము రమేష్ అన్నారు. గురువారం బిఆర్ఎస్ ప్రభుత్వ అసమర్థ పాలనను నిలదీయడం కోసం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి నేతృత్వంలో బాట సింగారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన కోసం వెళ్తున్న సందర్భంగా పోలీసులు తెల్లవారుజామున ఇంటికి వచ్చి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆకారం, తక్కలపాడు, బైరవుని బండ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్‌లను పూర్తి చేసి పేద ప్రజలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదగోని కిష్టయ్య, రాములు, రాజు, సయ్యద్, అంజయ్య, యాదగిరి, శ్యాంసుందర్‌రెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు హేయమైన చర్య

**జాజిరెడ్డిగూడెం 20 ప్రభాతవార్త**



బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు హేయమైన చర్య అని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కూర శంకర్ అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి బాట సింగారంలోని డబుల్ బెడ్ రూమ్‌ల ఇళ్ల పరిశీలన కార్యక్రమానికి వెళ్తున్న బిజెపి నాయకులను గురువారం ముందస్తు అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో జిల్లా నాయకులు మారపాక రాములు, బైరబోయిన నాగయ్య తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**జాజిరెడ్డిగూడెం 20 ప్రభాతవార్త**



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 15 రోజులకు చేరింది. ఈ సందర్భంగా అర్వపల్లిలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట వర్షంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు జీడి కృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీశైలం, నాగులు నాయక్, శంకర్, యాకుబ్, ప్రవీణ్, భాషామియా, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

*చింతపల్లి,20జులై,(ప్రభాతవార్త):*



సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంషొద్దిన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతపల్లి మండల కేంద్రంలోని బిసి హాస్టల్‌ను గురువారం ఆయన సందర్శించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవరకొండ నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ,బిసి సక్షేమ వసతి గృహాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. విద్యాసంవత్సరంలో ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ కనీసం సంక్షేమ హాస్టల్స్‌లో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. రెగ్యులర్ వార్డెన్‌లను నియమించాలని అన్నారు, కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వానికి కానీ, అధికారులకుగానీ చీమ కుట్టినట్లుగా నైనా లేదని అన్నారు. వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులకు నాలుగు జతల ఏకరూప దుస్తులు ,నోట్‌బుక్స్, బెడ్‌షీట్స్, ప్లేట్లు, గ్లాసులు ,ట్రంకు పెట్టెలు ఇప్పటి వరకు అందించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఖ్యకు అనుగుణంగాఆ మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో విషజ్వారాలు ప్రభలకుండా నెలకు రెండురోజులు హెల్త్ క్యాంపుల నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిదంగా శిధిలావస్థకు చేరిన భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలని అన్నారు.స్థానికంగా హాస్టల్ వార్డెన్ లేకపోవడంతో విద్యార్థుల సమ స్యలు పట్టించుకునే నాధుడు కరువయ్యారని ఆయన ఆరో పించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వసతి గృహాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించి చర్యలు తీసుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివి జన్ కోశాధికారి వట్టెపు శివకుమార్, చింతపల్లి మండల అధ్యక్షుడు వల్లపోజు శివకుమార్, జిల్లా నాయకులు వట్టికోటి శ్రీకాంత్ , ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎర్ర చిన్న, ఎండి ఇమ్రాన్, ఎండి జావీద్, సిహెచ్ ప్రవీణ్, సతీష్, పాల్గొన్నారు.




## ఎన్నికల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### ....తహసీల్దార్ అర్చనరెడ్డి

*చండూరు,20జులై,(ప్రభాతవార్త):*



అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ అర్చనరెడ్డి అన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఓటరు జాబితాలో మార్పులు,చేర్పులపై బి ఎల్వోలకు ఒక్కరోజు శిక్షణ తరగతులను స్థానిక ఎంపిడివో కార్యాలయంలో గురువారం నిర్వహించారు. అక్టోబర్ 1వరకు 18సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. కొత్త ఓట్ల నమోదులో,తొలగింపులో ఖచ్చితమైన ఆధారాలు ఉంటేనే బిఎల్వోలు మార్పులు, చేర్పులు చేయాలని ఆమె సూచించారు.ఆప్‌ను ఎలా ఉపయోగించాలో బిఎల్ఓలకు ఏఎల్ఎం టి.వెంకటేశ్వర్లు వివరించారు. కార్యక్రమంలో ఎలక్షన్ డిటి దీపక్, యాదయ్య, ప్రసాద్, వివిధ గ్రామాల బిఎల్‌వోలు పాల్గొన్నారు.

## అకాల వర్షాలవల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*చింతపల్లి20జులై,(ప్రభాతవార్త):*

ఉపరితలద్రోణి కారణంగా గత రెండు మూడు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చింతపల్లి మండలంలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలనిఎస్ఐ సతీష్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో ప్రజలకు సూచించారు.ముఖ్యంగా రైతు సోదరులు వ్యవసాయ పనులకు ఉపయోగించే మోటార్లు వర్షం కారణంగా కరెంటు సాకు వచ్చే పరిస్థితి ఉంటుంది కాబట్టి రైతులు అప్రమత్తంగా ఉండాలని వారు అన్నారు.ఆడపడుచులు తీగలపై బట్టలు ఆరేసటప్పుడు జాగ్రత్త వహించాలని తెలిపారు. రోడ్డు పక్కన ఉన్న కరెంటు స్తంభాలను చిన్నపిల్లలు తాకకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని వారు సూచించారు.అదేవిధంగా వర్షం వచ్చేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లో చెట్ల కింద ఉండరాదన్నారు. మండలంలో అకాల వర్షాల మూలంగా తగు జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని వారు తెలిపారు. ప్రజలు అత్యవసరం అయితేతప్ప ఇండ్లలోనుంచి బయటకు రాకూడదని అన్నారు.అత్యవసర సమయాల్లో డయల్ 100కు ఫోన్‌చేసి అధికారులకు సమాచారం అందివ్వాలని తెలిపారు.పడిపోయిన విద్యుత్ స్తంభాలు,ఇళ్ల సమాచారాన్ని వెంటనే అప్రమత్తమై సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

*చింతపల్లి,20జులై,(ప్రభాతవార్త):*



పేదోడి సొంతింటికోసం బిఆర్ఎస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలను ఎండగడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ అసమర్ధపాలనను నిలదీయడం కోసం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి నేతృత్వంలో ఇండ్ల పరిశీలన కోసం వస్తున్న సందర్భంగా చింతపల్లి బిజెపి నాయకులు బాటసంగారం వెళ్లకుండా పోలీసులు మద్యరాత్రి ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తం లించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పోలీసుల చేత చేయిస్తున్న అక్రమ అరె స్టులు నశించాలని ,ప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్న బిఆర్ఎస్ ప్రభు త్వానికి ప్రజలు బుద్ది చెప్పాలని అన్నారు. అరెస్టు అయినవారిలో జిల్లా ప్రధాన కార్య దర్శి చెనమోని రాములు,చింతపల్లి మండల అధ్యక్షులు శివర్ల రమేష్‌యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్, సీనియర్ నాయకులు వెన్నం శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్, స్థానిక బూతు అధ్యక్షులు మోర వెంకటరమణ, తదితరులు ఉన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

*వేములపల్లి, జులై 20 (ప్రభాతవార్త*



పేదోడి సొంతింటి కళ నిజం చేసి అందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇష్టమన్న బిఆర్ఎస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలను ఎండగడుతూ కెసిఆర్ ప్రభుత్వ అసమర్ధ పాలనను నిలదీయడం కోసం బాటసింగారం డబుల్ బెడ్ రూం ఇండ్ల పరిశీలన కోసం వస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి పర్యటన సందర్భంగా పోలీసులు స్థానిక బిజెపి నాయకులను అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈసందర్భంగా బిజెపి నాయకులు బాటసింగారం వెళ్లకుండా పోలీసులు అక్రమంగా అరెస్టుచేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పోలీసుల చేత చేయిస్తున్న అక్రమ అరెస్టులు నశించాలని ప్రజాస్వామిక పాలనను కొనసాగిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ది చెప్పాలని బిజెపి మండల అధ్యక్షుడు చిర్ర సాంబమూర్తి, ప్రధాన కార్యదర్శి పుట్టల సందీప్ అన్నారు. అరెస్టు అయిన వారిలో బిజెపి మీడియా సెల్ ఇంచార్జి రవి తదితరులున్నారు.

## ఎల్‌వోసి చెక్కు పంపిణీ

*మర్రిగూడ, జూలై 20 (ప్రభాతవార్త*



మండల పరిధిలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన కాటగోని ముత్యాలు అనారోగ్య సమస్యలతో భాదపడుతూ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. లెంకలపల్లి గ్రామ సర్పంచ్ పాక నగేష్ యాదవ్ ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని కలువగా ముందస్తుగా ఆసుపత్రి ఖర్చుల కోసం లక్ష రూపాయల ఎల్‌వోసిని గురువారం భాదితుడికి అందజేశారు. ఈ సందర్భంగా భాదితుడు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ పాక నగేష్‌యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఐడీ పార్టీ శ్రావణ్‌ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్

*హాలియా, (ప్రభాతవార్త, జూలై 20:*



హాలియా పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న ఐడీ పార్టీ శ్రావణ్ తండ్రి అనారోగ్యంతో మృతి చెంద డంతో హాలియా మున్సి పాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి గురు వారం శ్రావణ్‌ను పరా మర్శించారు. ఈసందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తక్కెళ్లపల్లి సైదులు, నకిరేకంటి సైదులు,మాదిగ, సింగారపు నాగేష్, వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల పెంపంక దారులు అప్రమత్తంగా ఉండాలి

*బీబీనగర్, జూలై 20 (ప్రభాతవార్త*



గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెంపకం దారులు జాగ్రత్తగా ఉండాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షులు సోము రమేష్ కురుమ తెలిపారు. గురువారం పెంపకం దారులతో కలిసి ఆయన పలు సూచనలు చేశారు. మేతకు వెళ్లిన సమయంలో విద్యుత్ వైర్లు తెగి పడి ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని, విద్యుత్ స్తంభాలు, చెట్ల కింద ఉండకుండా చూసుకోవాలన్నారు. కాళీగా ఉన్న ప్రాంతాల్లోకి జీవాలను తీసుకుని మేతకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెంపకం దారు సంఘం నాయకులు, పెంపకం దారులు తదితరులున్నారు.

## వర్షంలో సైతం కొనసాగిన గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె

*మర్రిగూడ, జూలై 20 (ప్రభాతవార్త*




సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె 15వ రోజు కొనసాగింది. గురువారం జోరు వానలో సైతం పంచాయితీ కార్మికులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేపట్టారు. ఈ కార్య క్రమంలో కార్మికులు వట్టిపల్లి హనుమంతు, ఊరుపక్క లింగయ్య, పోలేపల్లి రాములు, ఊరిపక్క వెంకటయ్య, ఒంపు ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను త్వరితగతిన క్లియర్ చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ అపూర్వరావు

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ



సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విచారణలో ఉన్న కేసులను శాస్త్రీయ పద్ధతులతో విచారించాలని, శాస్త్రోక్తమైన పరిజ్ఞానాన్ని ఉపయోగించి పెండింగ్ కేసులు లేకుండా చూడా లని జిల్లా ఎస్పి కె.అపూర్వరావు పోలీసు అధికారులను ఆదేశించారు. ఈమేరకు గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులను యాక్షన్‌ప్లాన్‌తో పాటు నాణ్యమైన విచారణతో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులోఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతోపాటు చాలాకాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్నిస్థాయిల అధికారులు పనిచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన 16ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన,సత్వర సేవలు అందించాన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అనుసరించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. రిపీటెడ్‌గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్‌ను నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో అడిషనల్ ఎస్పీ కె.ఆర్.కె ప్రసాదరావు, డి.సి.ఆర్బి డి.యస్పి బి.రమేష్, డీఎస్పీలు, సి.ఐలు, యస్.ఐ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపి నాయకులకు వ్యవసాయంపై కనీస అవగాహన లేదు





హుజూర్‌నగర్‌రూరల్ జూలై 20 ప్రభాతవార్త

గురువారం మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో రైతు సమావేశంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలను, రైతులను అప్రమత్తం చేయడానికి ఈ రైతు సమావేశాలు అబద్ధాలతో దొరికి పోయిన దొంగలు ఇపుడు సరి చేసుకోవడానికి కిందా మీదా పడుతున్నారన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు వ్యవసాయం గురించి కనీస అవగాహనకూడా లేదన్నారు. రైతే రాజు అని నిజం చెప్పిన రాష్ట్రం, దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ప్రజల కోసం, రైతుల కోసం ప్రతినిత్యం ఆలోచించి వారి అభివృద్ధి కోసం పాటుపడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వమన్నారు. గత ప్రభుత్వాలలోని ఎమ్మెల్యేలు, ఎంపిలు రైతుల కోసం తిరిగిన దాఖలాలు లేవనా న్నరు. కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమం కాకుండా వారి పార్టీ రాజకీయాలకోసమే పని చేస్తుంటారన్నారు. గతంలో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయినా, లేదా ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టాలన్నా, వాటిని రిపేర్ చేయాలన్నా అలవికానటువంటి సందర్భం లంచాలు, దళారులు ఇవన్నీ గత ప్రభుత్వాలు రైతు లు ప్రత్యక్షంగా చూడటం, అనుభవించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్య వసాయానికి 3 గంటల కరెంటు చాలని వారి రహస్య ఎజెండాను బయటపెట్టి నాలుక కరుచుకొని దానిని సరిది ద్ధడానికి ఆ పార్టీలోని అనేక ఇతర నాయకులు రకరకాల వా ఖ్యానాలు చేస్తున్నారు. ఇవన్నీ ప్రజలు గమనించాలి. ఇటువంటి పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వారిని తరిమి కొట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రా ష్ట్ర ప్రజల అభివృద్ధికి, రైతులకు మద్దతును ఇస్తున్న ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలోనే ఉందనా న్నరు. ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ మం త్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ నేడు దేశంలో ఒక్క తెలంగాణ రాష్ట్రంలో తప్ప దేశంలోని అన్ని రాష్ట్రాలలో అన్నంపెట్టే రైతులకు సున్నం పెట్టే ప్రభుత్వాలే నడుస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజలకు, రైతులకు కోతలు, వాతలు తప్పవన్నారు. వ్యవసాయానికి 3 గంటల విద్యుత్ చాలు అన్న రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ విధానాలు బయట పడ్డాయన్నారు. ప్రజలు, రైతులు, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి, రాష్ట్ర పురోబివృద్ధికి మళ్లీ కెసిఆర్ నాయకత్వంలోనే బిఆర్ఎస్ పార్టీని గెలిపించు కోవాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ముడెం గోపిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, గ్రామసర్ప ంచ్ పత్తిపాటి రమ్య నాగరాజు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌వోలు ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలి

నిడమనూరు, జూలై 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో గురువారం బిఎల్‌వోలు, బిఎల్‌వో సూపర్‌వైజర్లకు ఎన్నికలపై శిక్షణ కార్యక్రమాన్ని తహసీల్దార్ ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల విధుల పట్ల బిఎల్‌వోలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దన్నారు. బిఎల్‌వో యాప్‌పై శిక్షణ, ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపు, విచారణ వంటి అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి లీల, ఎన్నికల డిటి హరికృష్ణ, బిఎల్‌వోలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా

### జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ



పోలీస్‌కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తామని జిల్లా ఎస్‌పి కె.అపూర్వరావు పేర్కొన్నారు. ఈమేరకు నల్లగొండ షి టీమ్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన ఎఎస్‌ఐ యాదగిరి సతీమణి అరుణకు రూ.2లక్షలను అందజేసి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా జిల్లా యస్.పి మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్‌శాఖ అన్ని రకాలుగా అండగా నిలు స్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్నిరకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని చెప్పారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాజ్, సెక్రెటరీ సోమయ్య, కుటుంబ సభ్యులున్నారు.

## నిత్యం ప్రజల్లో ఉండేది కమ్యూనిస్టులే

### - ఇండియన్ ఏర్పాటు శుభపరిణామం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 20 ప్రభాతవార్త




దేశంలో 26 ప్రతిపక్ష పార్టీలతో ఇండియన్ కూటమి ఏర్పడటం శుభ పరిణామం అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన సిపిఐ జిల్లా సమితి రాజకీయ శిక్షణ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ దేశంలో లేనటువంటి భిన్న నాగరికతలు, ఆచారాలు, రాజ కీయాలు భారతదేశంలో ఉన్నాయన్నారు. హిందుత్వం పేరుతో బిజెపి వీటిని కాలరాయాలని చూస్తుందన్నారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఏదో ఒక వివాదాస్పద అంశాన్ని ప్రజల ముందుకు తీసుకు వచ్చి లబ్దిపొందేలా బిజెపి ప్రయత్న ం చేస్తుందన్నారు. ఒకసారి త్రిపుల్ తలాక్, మరోసారి ఉమ్మడి పౌరస్మృతిలాంటి అంశాలను తేవడం బిజెపికి అలవాటన్నారు. తెలుగు రాష్ట్రాలలో బిఆర్ఎస్, వైఎస్సార్‌సిపి, టిడిపిలు జాతీయ రాజకీయాలలో ఏ కూటమిలో లేవన్నారు. జాతీయ రాజకీయాలలో సిపిఐ కాంగ్రెస్‌తో పొత్తు ఉంది కానీ, రాష్ట్రంలో పరిస్థితులను బట్టి బిజెపిని ఎదుర్కొనేందుకు, బిజెపిని అడ్డుకునేందుకు ఇతర పార్టీలతో కలిసే స్వేచ్ఛ ఉందన్నారు. సిపిఐ పార్టీ పొత్తులు, సీట్లపై రకరకాల కథనాలు విని పిస్తున్నాయి. ఈ కథనాల లీకేజీలు మంచి పద్ధతికాదన్నారు. సిపిఐ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, రాజకీయాలలో వీరోచితమైన పోరాటాన్ని చేస్తుందని, ఎవరి వద్ద భిక్షమెత్తదని తెలిపారు.అదేవిధంగా సిపిఐ పార్టీలో ప్రజా సంఘాలు, అనుబంధ సంఘాల బలోపేతంతో పార్టీ మనుగడ ముడిపడి ఉందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, సిపిఐ రాష్ట్ర సహాయ కార ్యదర్శి పల్లా వెంకటరెడ్డి అన్నారు. పార్టీ నిర్మాణంలో అనుబంధ సంఘాల ప్రాముఖ్యతను గుర్తించాలన్నారు. ప్రతి కమ్యూనిస్ట్ కార్యకర్త, నాయకులు ప్రజాక్షేత్రంలోచురుగ్గా పని చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన రాజకీయ శిక్షణ తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌ న్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జాతీయ మహిళ సమాఖ్య రాష్ట్ర అధ ్యక్షురాలు ఉస్తేల సృజన, సిపిఐ జిల్లా కార ్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ ్వరి, పాలకూరి బాబు, ధూళిపాల ధనుంజయనాయుడు, ఉస్తే ల నారాయణరెడ్డి, మండల వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, మల్లీశ ్వరి, వెంకటేశ్వర్లు, హనుమంతరావు, గుండు వెంకటే శ్వర్లు, రమేష్, సత్యనారాయణ, సూర ్యనారాయణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.